## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:361 | మంగళవారం,ఆగస్ట్ 5,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

**హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు**
**047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ**

**లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్**

లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు.

అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..

2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని,

హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. 2లో▸

# ఆపరేషన్ సక్సెస్..

## ఆ ఏనుగుల్ని కుంకీలు దారిమళ్లించాయి: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి: కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతమైనట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగులను కుంకీలు దారిమళ్లించాయని తెలిపారు. తొలి ఆపరేషన్‌ను విజయవంతం చేసిన అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.



# 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

## బిజెపి తీరుపై మండిపడ్డ పిసిసి యీఫ్ మహేశ్ గౌడ్




రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. వివరాలు 2 లో..

# పాలనలో పీపుల్-విజన్-నేచర్

## -టెక్నాలజీకి ప్రాధాన్యమిస్తే అత్యుత్తమ ఫలితాలు: సీఎం చంద్రబాబు

- పాలనలో విజన్, ప్రజలు, ప్రకృతి, మరియు సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీని వల్ల అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.
- ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు కల్పించడం లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి.
- పథకాలు మరియు కార్యక్రమాలను రూపొందించేటప్పుడు కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించాలి.
- తలసరి ఆదాయం లక్ష్యాలు: 2025-26 ఆర్థిక సంవత్సరానికి తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, 2029 నాటికి రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.





# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

**హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన**
**నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్**
**అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక**

కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.

మిగతాది 2లో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

మిగతాది 2లో




# జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

మిగతాది 2లో

# సంపాదకీయం

## దబాయింపులు, దాడుల 'ఆపరేషన్'

ప్రతిపక్షాల తీవ్ర పోరాటం తర్వాత అనివార్యంగా పార్లమెంట్‌లో ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ఒప్పుకున్న కేంద్ర ప్రభుత్వం అడ్డగోలు ఆరోపణలతో అడుగడుగునా చర్చను దారి తప్పించేందుకు తంటాలు పడింది. ఆ రాజకీయ రసాభాసతో సామాన్య ప్రజలకు నిజంగా జరిగిందేమిటో ఒక పట్టాన బోధపడని పరిస్థితి. దేశం కోసం గొప్పగా పోరాడినా ఇదివరకు ఎన్నడూ లేనంత మోడీపై దాడి చేయడం ఏమిటి? మరో దేశంతో యుద్ధం లేదా ఘర్షణ అన్నప్పుడు, అందరూ అధికార పార్టీకి మద్దతివ్వాలి కానీ ప్రశ్నలు ఏమిటి? ఇలాంటి వాటి వల్ల దేశం ప్రపంచంలో పల్చనైపోదా? విచారకరమైన విషయం ఏమంటే మేధావులు, వ్యాఖ్యాతలు అనుకునే వాళ్ళు కూడా అటు ఇటు తిప్పి ఈ భాషనే మాట్లాడటం. వీటిపై చర్చించడానికి మోడీ ప్రభుత్వం బలవంతంగా, చాలా ఆలస్యంగా ఒప్పుకుంది. నిజంగా ఘన విజయం సాధించి ఉంటే ప్రతిపక్షాలు అడగ్గానే సభను జరిపి గొప్పలు చెప్పుకునేదే కదా? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన జోక్యంతో, ఒత్తిడితో యుద్ధం ఆగిపోయిందన్న వార్త పాకిస్తాన్ ప్రపంచ మీడియాకే చెప్తూ ఉంటే కచ్చితంగా ఖండించిన దాఖలాలు లేవెందుకు? తర్వాత జరిగిన బ్రిక్స్, షాంఘై వేదికలలో కూడా ప్రధాని మోడీ దీనిపై ఎందుకు వ్యాఖ్యానించలేదు? మన గురించి ట్రంప్‌తో ఏ దశలోను చర్చించలేదని డొంక తిరుగుడుగా చెబుతూ వచ్చిన విదేశాంగ మంత్రి జయశంకర్ ముఖాముఖిగా వ్యాఖ్యానాలకు సమాధానమిచ్చేందుకు ఎందుకు వెనుకాడారు? పార్లమెంట్‌లో చర్చను ప్రారంభించిన రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ తనకు తానుగా ట్రంప్ ప్రకటనను ఖండించారా? ట్రంప్ చెప్పింది అబద్ధమని ఖండించే ధైర్యం చేయగలరా అని రాహుల్ గాంధీ సవాల్ చేసినా మోడీ దాన్ని స్వీకరించలేదే? ఏ చర్చ అయినా ముందు అసత్యాలను, అపోహలను తోసిపుచ్చడంతో మొదలవుతుంది కదా? వెనక్కు తిరిగి చూసుకుంటే అసలు ఈ చర్చకు ఒప్పుకోవడంలో కూడా వ్యూహం ఉందని సందేహం కలుగుతుంది. ఎన్నికల సంఘం బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించటం లక్ష్యం అని అధికారికంగా ప్రకటించిన సమయంలోనే ఇది ప్రారంభమైంది. పట్టుబట్టి మరీ ఈ చర్చకు అనుమతి సాధించిన ప్రతిపక్షాలు ఇ.సి అధికార ప్రకటన తర్వాత దాని గురించి ముందు మాట్లాడదామని వెంటపడాల్సి వచ్చింది. పెద్ద గీత పక్కన చిన్న గీత లాగా బీహార్‌లో 65 లక్షల ఓట్ల గల్లంతుకు స్కెచ్ బహిర్గతమవుతున్న తరుణంలోనే ఈ చర్చను ముందుకు తెచ్చారన్నమాట.

**కీలకాంశాల దాటవేత**

ఎప్పటిలాగే మతపరమైన ఊకదంపుడుతో కేంద్ర మంత్రులు చెలరేగిపోయారు. విస్తారమైన చర్చలకు కారణమైన కీలక మలుపులను స్పృశించేందుకు కూడా వెనుకాడారు. రాఫెల్ జెట్ల కూల్చివేత, భద్రత వైఫల్యాలు, ట్రంప్ తో మంతనాలు, ఆయన ఆదేశాలు, కాల్పుల విరమణ కాగానే పాకిస్తాన్ సైనికాధిపతి జనరల్ మునీర్‌తో విందు భోజనం, పాకిస్తాన్ కు ఐ లవ్ యు చెప్పడం, మోడీని మాత్రమే మిత్రుడని ముక్తాయించడం ఊసే ఎత్తుకోలేదు. ఈ సమయంలోనే కాశ్మీర్‌లో పెహల్గాం దాడికి కారకులైన ముగ్గురు ఉగ్రవాదులను కాల్చివేసినట్లు వార్తలు రావడం కూడా బాల్కోట్, పూరి సర్జికల్ స్ట్రైక్స్ వంటి వాటిని గుర్తు చేస్తుంది. మేము ఉగ్రవాదులను హతమారిస్తే మీరు సంతోషిస్తారనుకున్నాను కానీ ప్రశ్నలు వేస్తున్నారని మోడీ, షాలు దెప్పి పొడిచారు. ఉగ్రవాదులు బయటి నుంచి వచ్చారనడానికి ఆధారాలేమిటని మాజీ కేంద్రమంత్రి చిదంబరం చేసిన వ్యాఖ్యపై విషపూరితంగా దాడి చేశారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాశ్మీర్‌ను కాపాడిన సంగతి వదిలేసి పి.ఒ.కె ను అప్పగించారని నింద వేశారు. నెహ్రూ సింధు జలాలు వదిలిపెడితే తాము అడ్డుకున్నామని అవాస్తవాలు గుప్పించారు. ఒక ఉగ్రవాద దాడిపై దర్యాప్తు అంటే వారు దేశంలో దాక్కున్నారా కేవలం బయటి నుంచి వచ్చారా అన్నది తప్పక విచారించాల్సిందే. సోనియా గాంధీ అత్త ఇందిరా గాంధీ, భర్త రాజీవ్ గాంధీలు కూడా ఉగ్రవాదానికి, జాతి ద్వేషానికి బలైపోయారు. అలాంటి వ్యక్తి ఉగ్రవాదుల కోసం కన్నీరు కార్చారని అభాండం వేయటం అమానవీయం. దాడులు ఎందుకు విరమించారో సమగ్రంగా చెప్పాలని అడగడమే పాకిస్తాన్ కు అనుకూలత అంటే దారుణం కాదా? కాల్పుల విరమణలో బయటి దేశాల పాత్ర లేదని మీరు అంటున్నప్పుడు తాను ఆ పాత్ర నిర్వహించానని చెబుతున్న ట్రంప్ మాట అబద్ధమని ప్రకటించడానికి ఆటంకం ఏమిటి? ఈ దాగుడుమూతలు వెనుక దగాకోరు వ్యూహం ఏంటి?

**ఈ చర్చనే తప్పా?**

## రాష్ట్రపతితో గంటల వ్యవధిలో మోదీ, అమిత్ భేటీలు.. అందుకేనా?

మొదటిపేజీ తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటల వ్యవధిలో ఆదివారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో వేర్వేరుగా రాష్ట్రపతి భవన్‌లో సమావేశమైన సంగతి తెలిసిందే . ఈ వరుస భేటీలపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడకపోయినప్పటికీ.. పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరణ కోసమేనంటూ సోషల్‌మీడియాలో ప్రచారం ఊపందుకుంది. ఆర్టికల్ 370ని రద్దుచేసి ఆరేళ్లు పూర్తవుతున్న తరుణంలో జరిగిన భేటీలతో ఈ తరహా చర్చ మొదలైంది.

బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతి ని ప్రధాని మోదీ కలవడం ఇదే తొలిసారి. తర్వాత కొన్ని గంటలకు తర్వాత అమిత్ షా కూడా ముర్ముతో సమావేశమయ్యారు. హోంమంత్రి తర్వాత జమ్మూకశ్మీర్ నేతలను వచ్చి కలిశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే 370 ఆర్టికల్‌ను కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. సరిగ్గా ఆ తేదీకి రెండు రోజుల ముందే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. కచ్చితమైన గడువు నిర్దేశించనప్పటికీ.. రాష్ట్రహోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఇద్దరూ హామీ ఇచ్చారు. ఇక, బిహార్ ఓటర్ల జాబితాపై జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రత్యేక చర్చ కోసం పార్లమెంటులో విపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో అటు ప్రధాని.. ఇటు హోంమంత్రి రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

డబ్బుల కోసం అడ్డదారులు.. కశ్మీర్‌లో నయా సోషల్ మీడియా దందా!

ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు రాజ్యాంగబద్ధమేనని 2023లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. "అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా ఆర్టికల్ 370ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదు. దాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది" అని స్పష్టం చేసింది. కాగా.. జమ్మూకశ్మీర్ కు గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ)-కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా.. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్‌కు తొలి సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం ఆయన డిమాండ్ చేస్తూనే ఉన్నారు.

"2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నాను. నేను ఇప్పుడు ఒక కేంద్రపాలిత ప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాను. అప్పుడు రైల్వేశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తికి.. లెఫ్టినెంట్ గవర్నర్‌గా ప్రమోషన్ వచ్చింది. త్వరలో నాకు ప్రమోషన్ వస్తుందని ఆశిస్తున్నా. దీన్ని సరిదిద్దడానికి ఎక్కువ సమయం పట్టదనుకుంటున్నాను" అని మోదీని ఒమర్ నేరుగా ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## పాలనలో పీపుల్-విజన్-నేచర్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు.

ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు.

ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపర్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేద్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

## ఆపరేషన్ సక్సెస్..

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

"రాష్ట్రంలో ఆపరేషన్ కుంకీ మొదలయ్యింది. కుంకీ ఏనుగులు ద్వారా చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా తెలియవచ్చింది. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఈ ఆపరేషన్‌లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్‌లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు అటవీ అధికారులు తెలిపారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు.

కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు నా అభినందనలు. అడిగిన వెంటనే కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేలకు మరోసారి కృతజ్ఞతలు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ తెలిపారు.

## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

మొదటిపేజీ తరువాయి

మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు.

ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు

నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ- మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు- శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు- తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు- చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు.

- శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ.
- త్రైత సిద్ధాంతం ఎల్కతుర్తి శాఖ ఆధ్వర్యంలో.
- ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి.

**జనసముద్రం న్యూస్ 5 ఆగస్టు 2025**
**ఎల్కతుర్తి మండలం.**





ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశు పతినాథ్ దేవాలయంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ తరపున మూడవ సారి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16%-08-%2025 శనివారం నుండి తేదీ 17%-08-%2025 ఆదివారం వరకు నిర్వహిస్తున్నామని ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రములను ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి చేతుల మీదుగా ఆవిష్కరించి సభ్యులకు, గ్రామ ప్రజలకు, భక్తులకు, కరపత్రాలు అందజేశామని దేవదేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజులు వేడుకలుగా ఉండేవని కాలక్రమమైన తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి సేవా, పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొందవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి, ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, సభ్యులు పోల్నేని రామారావు, పోలేని బాబురావు, కోడం రమేష్, దస్రు, విజయశ్రీ, జ్యోతి, సౌమ్య, స్వరూప, శ్యామల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు భూ నిర్వాసితులు భూములు ఇవ్వాలే,భూముల నష్టపరిహారం కోసం అడుక్కోవల్నా

- వల్దాస్ రాజ్ కాళభైరవ

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.05)**
**జనసముద్రం న్యూస్**



భువనగిరి మండలం బియన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులు నష్టపరిహారం విషయంలో సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాలభైరవ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూ నిర్వాసితుల రైతుల విషయంలో మోసం చేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,అధికారులు కలిసి గ్రామ మొత్తం ఇండ్ల నష్టపరిహారం 109 కోట్లు అవసరమని అంచనా వేశారు. యధావిధిగా 22-5-2025 రోజు ఇండ్లకు నష్టపరిహారం పూర్తిగా చెల్లిస్తామని చెప్పి,గ్రామం మొత్తం ప్రజలతో ఫైనల్ సంతకాలు చెయించుకొని నోటీసులు పంచారు. అదే రోజున 30 కోట్లు రూ వేసి మిగతా 79 కోట్లు డబ్బులు లేవని,ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత ఇస్తామని మోసపూరితమైన మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేనప్పుడు గ్రామం మొత్తం సంతకాలు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. గ్రామంలో ఇంకా 200 ఎకరాలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఆ జాడనే లేదన్నారు. నూతన గ్రామం భువనగిరి హుస్నేన్ బాద్ లో ప్లాట్లు ఇచ్చారు. అక్కడ అభివృద్ధి లేదు,సరిగ్గా రోడ్లు,డ్రైనేజీలు కూడా లెవన్నారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం రేట్లు మరియు అన్ని విషయాలలో అన్యాయం జరిగిందన్నారు. భూ నిర్వాసితులు భూములు ఇవ్వాలే,నష్టపరిహారం కోసం అడుక్కోవాల్నా అన్నారు. తొందరగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూ నిర్వాసితులకు ఇదే తీరుగా ప్రభుత్వం,అధికారులు అన్యాయం చేస్తే బీజేపీ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలోని భూ నిర్వాసితుల అందరిని కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 04**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఆకస్మికంగా కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు కంప్యూటర్ ల్యాబ్ వంటగది అలాగే మరుగుదొడ్లను పరిశీలించారు తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూమెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని తెలుసుకున్నారు పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు విద్యార్థులను అడిగారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి విద్యార్థులకు నాణ్యమైన వసతులు భద్రతా ప్రమాణాలు ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలి మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు అని కలెక్టర్ స్పష్టం చేశారు పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలని విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు పాఠశాల ఆవరణలో మునగ కరివేపాకు ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలని అన్నారు పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని లేకుంటే దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వృత్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ మరియు ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గంలో జనహిత పాదయాత్రకు జన నీరాజనం

- పాదయాత్రలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క

**ఖానాపూర్ నియోజక వర్గం జన సముద్రం న్యూస్ ఆగస్టు 05**



ఖానాపూర్: ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం నిర్మల్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రకు ప్రజలు,పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనం పలికారు. ఖానాపూర్ నియోజకవర్గం సూర్జాపూర్ గ్రామం వద్ద గజమాలతో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా మీనాక్షి నటరాజన్ వెంట టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అనసూయ సీతక్క,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, పార్టీ శ్రేణులు, ప్రజలు నడిచారు. సుర్జాపూర్ గ్రామ శివారు నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు జనహిత పాదయాత్రకు తరలిరావడంతో రహదారులు కిటకిటలాడాయి. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జిగా నియమితులైన తర్వాత మొదటిసారిగా ఖానాపూర్ నియోజకవర్గానికి సుగుణక్క రావటంతో పాదయాత్రలో ఆమె వెంట మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ఉమ్మడి జిల్లాకు చెందిన ఇందిరా ఫెల్లోషిప్ కోఆర్డినేటర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం భద్రాచలం రహదారి పునర్నిర్మాణం డిమాండ్ చేస్తూ సీపీఎం రాస్తారోకో

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, ఆగస్టు 05:**



వెంకటాపురం-భద్రాచలం రోడ్డు అధ్వానంగా మారడంతో దానిని వెంటనే పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం నాయకులు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఓవర్‌లోడ్ ఇసుక లారీల రాకపోకల వల్ల రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డును వెంటనే డబుల్ లేయర్‌తో నిర్మించాలని, తద్వారా రాకపోకలు సాఫీగా జరిగేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని త్వరలోనే విస్తరింపజేస్తాం, అని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కు శంకుస్థాపన

**జనసముద్రం న్యూస్ మధిర :**



మధిర:-మధిర మండలం ఇల్లూరు గ్రామంలో గద్దల.శ్రీ వల్లీ రాకేష్ లకు సంబంధించిన ఇందిరమ్మ ఇల్లుకు సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు పత్తెపరుపు సంగయ్య గారు,కోట అంజయ్య గారు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు 12 గృహాలను మంజూరు చేయించారని, మరియు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక బాధపడుతున్న నిరుపేదలకు రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేయించారని,సుమారుగా 30 లక్షల రూపాయల అంతర్గత సిమెంట్ రోడ్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట.రాకేష్, కోట.వాసు, గద్దల. నాగేశ్వరరావు, సంపత్ కుమార్ ఆర్సిఎం చర్చి ఫాదర్ జోషఫ్ తంబి గారు,కిరణ్ గారు,గద్దల. వినయ్,శివాజీ తదితరులు పాల్గొన్నారు..

# సీసీ రోడ్ లకు శంకుస్థాపన చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు.....

**జనసముద్రంన్యూస్ ఆగస్టు 05:**



మధిర మండలం ఇల్లూరు గ్రామంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి గారి కృషితో ఎంపీ లాడ్ నిధుల ద్వారా మంజూరు అయిన సీసీ రోడ్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక మెజారిటీ వచ్చిన మధిర నియోజకవర్గం ఇల్లూరు గ్రామం మీద ప్రత్యేక దృష్టితో అంతర్గత రోడ్స్ కి నిధులు మంజూరు చేసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కటికల సీతారాంరెడ్డి రిటైర్మెంట్ టీచర్ కోట జయరాజు మరియు గ్రామ మాజీ సర్పంచ్ కోట రామారావు గారు మార్త ఈశ్వర్ రావు మిద్దె వెంకటేశ్వర్లు అద్దంకి పూర్ణయ్య కూరపాటి కుమార్ కోట సుభాష్, వెంకటరత్నం పారా బాలస్వామి, పుల్లయ్య,లక్ష్మయ్య కాటారపు పున్నయ్య, శివ కారుమంచి అప్పారావు కోట నిరంజన్,రామారావు,దాసు, జమలయ్య గంగాధరి బుజ్జమ్మ, కనపర్తి ప్రేమ్ చాట్ల అభి కోట అశోక్, ప్రశాంత్,కూరపాటి దినేష్ కొండల నవీన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఇంటింటికి గ్యాస్ పేరిట ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెగా గ్యాస్ యాజమాన్యం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.05)**
**జనసముద్రం న్యూస్**





బీబీనగర్ పట్టణ కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా పాదాచారులకు మరియు బైక్ మీద వెళ్లే వాళ్లకు చాలా ఇబ్బందికరంగా రోడ్డుపైకి భూమికి లోపల ఉండాల్సిన పైపులను గత రెండు నెలలుగా రోడ్లపైన పెట్టి ఎంతోమంది ప్రాణాలకు ముప్పు మరియు వారి గాయాలు కావడానికి కారణమైతున్న, మెగా గ్యాస్ యాజమాన్యంపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పొట్ట నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా దీనికి సంబంధించిన అధికారులు మెగా గ్యాస్ పై రాబోయే రోజులలో పైప్ లైన్ వేసిన వెంటనే దాన్ని భూమిలో పెట్టే విధంగా చర్యలు తీసుకోగలరని,ఇకపై గ్యాస్ పైప్ లైన్ వల్ల ఎవరికి ఇబ్బంది కాకుండా తగిన చర్యలు తీసుకోగలరని అధికారులను విన్నవిస్తున్నానన్నారు.

# ఫంక్షన్ హాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**జనసముద్రం న్యూస్**
**కల్వకుర్తి, ఆగస్టు**



నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో పాండు యాదవ్ గారి నూతన ఫంక్షనల్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఫంక్షనల్ నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించారు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీశైలం గుప్తా కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బావుండ్ల మధు ఠాగూర్ భగత్ సింగ్ కోట్ర సింగిల్ విండో డైరెక్టర్ జంగయ్య బళ్లారి శ్రీను గోపాల్ రవి వెంకటేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


# మణుగూరు మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి : సామాజిక కార్యకర్త కర్నె రవి.

జన సముద్రం న్యూస్, మణుగూరు, జులై 5.

ఆధార్ కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్న స్థానికులు, విద్యార్థులు. ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని భద్రాచలం ఐటిడిఏ లో ఫిర్యాదు. ఆధార్ నమోదు శిబిరాల ఏర్పాటు కోసం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి మణుగూరు మండలంలోని గిరిజన పిల్లలకు ఆధార్ లేక విద్యావకాశాలు దూరం అవుతున్నాయని, తక్షణమే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కర్నె రవి వినతి చేశారు. మణుగూరు మండలంలోని పలువురు గిరిజన గ్రామాలలో జీవిస్తున్న పిల్లలకు ఆధార్ కార్డులే లేవన్న కారణంతో విద్యా వ్యవస్థ నుండి దూరంగా పడిపోతున్న పరిస్థితిని గమనించిన సామాజిక కార్యకర్త కర్నే రవి భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కలిసి వినతిపత్రం సమర్పించారు. మణుగూరు మండలంలోని బుగ్గ, ఖమ్మం తొగు, బుడుగు,



రెగులగండి, పెద్దపల్లి, ఇప్పలగుంపు, వైఎస్ఆర్ నగర్ మరియు పరిసర గిరిజన గ్రామాలలో ఉన్న చిన్నారులకు పుట్టిన సర్టిఫికెట్లు లేకపోవడంతో ఆధార్ నమోదు జరగలేదు. దీనివల్ల వారు పాఠశాలల్లో చేరడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్య, ప్రభుత్వ పథకాలు, గుర్తింపు అనేవి ఆధార్ లేకుండా వారికి అందడం లేదన్నారు. గిరిజన తల్లిదండ్రులలో అక్షరాస్యత లేని స్థితి, దూర ప్రాంతాలలో ఆధార్ కేంద్రాల లభ్యత లేకపోవడం, ఆర్థిక పరిస్థితులు వీరిని మరింత వెనక్కి నెట్టుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో, ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ నమోదు మరియు నవీకరణ శిబిరాలు ఏర్పాటు చేయాలని, పుట్టిన సర్టిఫికెట్ లేని చిన్నారులకు



యుఐడిఏఐ నిబంధనల ప్రకారం ప్రత్యామ్నాయ ధృవీకరణ పద్ధతులను అనుమతిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కర్నే రవి కోరారు.

# చింతలపల్లి గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

- ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.
- అందించిన బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్,గ్రామస్తులు.

జనసముద్రం న్యూస్ 5 ఆగస్టు 2025 ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో వికలాంగుడు కందుకూరి వీరభద్రం పెద్ద అల్లుడు రాపాక రమేష్ 30 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే,



భద్రయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో, అలాంటి నిరుపేద కుటుంబానికి చింతలపల్లి గ్రామస్తులు సహృదయంతో, ఎవరికి తోచినంత సహాయం గ్రామస్తులు చేశారు. సాయం చేసిన 24000/%-%రూపాయలను భద్రయ్య కుటుంబానికి అందుబాటులో ఉన్న వారితో సోమవారం మృతుని భార్య మమత, కూతుళ్లు, సహస్ర ఆద్య, లకు అందజేయడం జరిగింది. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆర్థిక సహాయంతో పాటు 50 కిలో బియ్యాన్ని అందజేశారు. ఇలాంటి సహాయాలు మరెన్నో మన గ్రామస్తులు చేయాలని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడంలో మన ఊరు ఎంతో గొప్పది అని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సుఖినే సంతాజి, మాజీ ఎంపీటీసీ బొంకురి రజిత రవీందర్, మాజీ సర్పంచ్ అనిత రాజు, సహాయం చేసిన చేసిన వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట మైనార్టీ నాయకులు ఎండి మదర్, ఎండి అమీనా, అడ్డూరి కొమురయ్య, సుంకనపల్లి రవీందర్, చిరంజీవి, రాజేశ్వరరావు, సుక్కినే రమేష్, నసుర్, దేవేందర్ ,తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ కు తరలివెళ్లారు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, తమని ఆదుకోవాలని నిరుపేదలు జీవన్ రెడ్డి కి లబ్ధిదారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు బిందెలతో నీళ్ళు మోసుకొని ఇల్లు నిర్మించుకున్నాం కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వద్దు మాకు ఇందిరమ్మ ఇళ్లే కావాలి మా ఇల్లు మాకు కావాలి అని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మోర పెట్టుకున్నారు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు లబ్ధిదారులకు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాగితాలు కలెక్టర్ కు అందజేశారు అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు 2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు అందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయాలి వివిధ దశల్లో ఉన్న 1611పరిశీలించి 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు 3500 ఇల్లు కేటాయించి రెండేళ్లు గడుస్తున్న కేవలం 500 మంది మాత్రమే ఇళ్లలోకి చేరారని, మిగిలిన వారు సైతం ఇళ్లలోకి వెళ్ళేందుకు గడువు విధించాలని కోరారు పాఠశాల, ప్రార్థన మందిరాలు నిర్మించాలని సూచించారు 2008 లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించిన 4000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇళ్ల లో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు కేటాయించకుండా ఇళ్లను నిలిపి వేశారు ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అని వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పైకి తీసుకు వచ్చారు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టినం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇల్లు కూల్చివేయడం తో నిరాశ్రులయ్యారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుపేదల్లో ఆశలు చిగురించాయి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, ఇళ్ల మంజూరి లో ప్రాధాన్యత ఇచ్చి, ఇల్లు



కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకంలో కేటాయించిన ఇళ్లలో 1611 ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయి ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం, తాగునీటి సదుపాయం కోసం నిధులు కేటాయించింది డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే ఇళ్ల నిర్మాణాలు పరిశీలించాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా, నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు అవసరం అవుతాయని కలెక్టర్ పరిశీలించి నివేదిక సమర్పించారు 3500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తున్నాయి ఎన్నికలకు ముందుగా ఎంటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కేటాయించారు. సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు. 3000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లలోకి చేరాల్సిన అవసరం ఉంది. పాఠశాల , ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాలి. తాత్కాలికంగా పాఠాశాల, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి. ప్రార్థన మందిరాల కోసం దాదాపు 20 ఎకరాలు ఖాళీ స్థలం ఉంది. ఆలయ నిర్మాణం, మసీదు, చర్చ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి. అర్బన హౌసింగ్ కాలనీ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి. అర్బన్ హౌసింగ్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారనీ అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# జూడో విజేతలకు గోలి పింగల్ రెడ్డి చేతుల మీదుగా క్రీడా సామాగ్రి పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.05) జనసముద్రం న్యూస్



బీబీనగర్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జూడో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల సాయి కుమార్ క్రీడా సామాగ్రి మరియు జూడో డ్రెస్ లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు షేక్ పర్వేజ్,ఉపాధ్యక్షులు బ్రహ్మం,ప్రధాన



కార్యదర్శి సోహెల్,ఉపాధ్యక్షులు చింతల బాలకృష్ణ,మంచాల రాకేష్,టెక్నికల్ చైర్మన్ గుమ్ముల రాజశేఖర్,సంయుక్త కార్యదర్శి ఆకుల కిషోర్,కసగాని ఉదయ్ కృష్ణ,కార్యవర్గ సభ్యులు మధు,మోహన్,లింగారెడ్డి,నిఖిత,ఆకాంక్ష,జిల్లా కోశాధికారి బూరుగుపల్లి రిత్విక్ సాగర్,ఆర్గనైజర్స్,మాంటిసోరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు లహరి చందన తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

జనసముద్రం న్యూస్ కల్వకుర్తి ఆగస్టు



కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామానికి చెందిన ఎండి మైమూద్ గ్రామపంచాయతీ లైన్మెన్ గా పనిచేస్తున్నాడు ఈరోజు కాటన్ మిల్ మైసమ్మ దగ్గర స్కూటీపై వెళ్తున్న తరుణంలో ఇసుక టిప్పర్ డిక్కొని ప్రమాదంలో గాయాలయ్యాయి అటుగా వెళుతున్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ సంఘటన స్థలం చేరుకొని గాయాలైన వ్యక్తిని పరమర్శించారు వెంటనే ఆంబులెన్స్ ద్వారా హాస్పిటల్కు తరలించాలని సూచన చేశారు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు చెప్పారు రోడ్డుమీద వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని బైక్పై వెళ్తున్న ప్రయాణికులకు సూచనలు ఇచ్చాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీశైలం గుప్త కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ గుప్తా మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య బీ ఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బావుండ్ల మధు ఠాగూర్ భగత్ సింగ్ సింగిల్ విండో డైరెక్టర్ జంగయ్య ఠాగూర్ భగత్ సింగ్ బళ్లారి శ్రీను గోపాల్ రవి వెంకటేష్ పాల్గొన్నారు

# చినుకు కురిస్తే చిన్మయ మార్గ్ కాలనీ చి చి అంటారు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 4





మల్కాజిగిరి:- గౌతమ్ నగర్ పరిధిలో జె. శ్రీరామ్ యాదవ్ సర్కిల్ 28 కార్యాలయంలో "ప్రజా వాణి"కి హాజరై, 141 గౌతమ్ నగర్ డివిజన్లోని "చిన్మ్య మార్గ్" మిర్జల్గూడలోని "" హుడా మాస్టర్ ప్లాన్ 66 అడుగుల రోడ్డును ఆక్రమించి జరుగుతున్న అక్రమ భవన నిర్మాణాల గురించి చర్చించారు. దీని వలన వర్షాకాలంలో "భారీ డ్రైనేజీ వరదలు మా కాలనీలలోకి మరియు చిన్మయ మార్గ్, మీర్జల్గూడ, వెంకటాద్రి నగర్, రాజా నగర్ కాలనీ మరియు రాజా శ్రీనివాస్ నగర్ నివాసితులలోకి ప్రవేశిస్తున్నాయి. కాలనీలలోకి ప్రవేశించడానికి అగ్నిమాపక యంత్రాలు మరియు అంబులెన్స్లకు అత్యవసర సమయంలో అసౌకర్యంగ ఉందని ప్రజావాణిలో వెల్లడించారు

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ గణేష్‌నగర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి వివేక్ వెంకటస్వామి.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ గణేష్‌నగర్ లో రూ. 1.05 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే చేసిందే. ప్రతి వాడికీ మౌలిక సదుపాయాలు అందించే దిశగా ప్రతి అడుగు వేస్తున్నాం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతపై తగ్గటం లేకుండా పర్యవేక్షణ జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రజలు మంత్రివర్యులను హర్షధ్వానాలతో, పూలతో, సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అజారుద్దీన్. కాలనీ పెద్దలు, మహిళా సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నువ్వు చికెన్ పెడితే తినడానికి రాలేదు ప్రజల కోసం మంచి చెప్పడానికి వచ్చాము ఎంపీ మల్లు రవి.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్)



నువ్వు పెట్టే చికెన్ కూర, చేపల ఫ్రై తినడానికి, సొల్లు చెప్పడానికి రాలేదు ప్రజలకు మంచి చేస్తామని చెప్పడానికి వస్తే తొందరగా ముగించమంటారా మంత్రి జూపల్లి కృష్ణారావుపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఆగ్రహం కొల్లాపూర్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బహిరంగ సభలో మల్లు రవి మాట్లాడుతుండగా స్పీచ్ తొందరగా ముగించాలి అని రాసిన చీటీని తీసుకొచ్చి ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు నేను సొల్లు చెప్పడానికి రాలేదు ప్రజలకు మంచి చేస్తామని చెప్పడానికి వస్తే తొందరగా ముగించమంటారా అని అసహనం వ్యక్తం చేసిన మల్లు రవి జూపల్లి కృష్ణారావు పెట్టే చికెన్ కూర, చేపల ఫ్రై తినడానికి రాలేదు. ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి వెళ్లకుండా ఇక్కడికి వచ్చాను నేను మాట్లాడుతుంటే ఆపమంటారా అంటూ మంత్రి జూపల్లి కృష్ణారావుపై మండిపడ్డ ఎంపీ మల్లు రవి.

# భద్రాచలం సబ్ కలెక్టర్ గా మ్రీణాల్ శ్రేష్ట ఐఏఎస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడానికి భద్రాచలం విచ్చేసిన మ్రిణాల్ శ్రేష్ట ను ఐటీడీఏ ప్రాంగణంలోని హౌసింగ్ గెస్ట్ హౌస్ లో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఆయనను స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు నుండి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారు. సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న మ్రీణాల్ శ్రేష్టను దామోదర్ రావు మరియు తాసిల్దార్ ఆయనను ఘనంగా సన్మానించారు. సబ్ కలెక్టర్ గా



బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన నేను శిక్షణ కలెక్టర్గా ఖమ్మం జిల్లాలో పనిచేసిన అనుభవం ఉన్నదని, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలోని మండలాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ సమస్యనైనా తన వంతుగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, అందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేయుచున్న సిబ్బంది తనకు సహాయ సహకారాలు అందించి, కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విధంగా అందరం ఐకమత్యంగా పనిచేద్దామని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, కార్యాలయం సిసి/వీఆర్వో రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చందు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.05) జనసముద్రం న్యూస్**



మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,సాక్షి దినపత్రిక రిపోర్టర్ లోడే చంద్రశేఖర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.వారితోపాటు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సురపంగా శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బొజ్జ రమేష్,ఉపాధ్యక్షులు మానెగళ్ల విక్రం,కోశాధికారి వంగపల్లి మొగులయ్య,సభ్యులు నభి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రామాలయం ఈవోగాఆర్డీవో దామోదర్ రావు.

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 4జిల్లా బ్యూరో చీఫ్.టెంపుల్ టౌన్ భద్రాచలం .**

భద్రాచలం ఆర్డీవో గా బాధ్యతలు నిర్వర్తించిన కె .దామోదర్ రావు ను భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా ప్రభుత్వం నియమించింది. రామాలయం ఈవోగా పనిచేస్తున్న రమాదేవి పదోన్నతి పై బదిలీ అయ్యారు. గతంలో 2003లో గోదావరి నదికి పుష్కరాలు వస్తున్న సందర్భంగా ఆర్డీవో ర్యాంక్ అధికారి శ్రీ మురళీధర్ రెడ్డిని భద్రాచలం



రామాలయం ఈవోగా గతంలో నియమించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాదిమంది భక్తులు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు గోదావరి పుష్కరాల సమయంలో రామాలయం కార్యనిర్వాహణాధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రామాలయం నిర్వాహణ దిగ్విజయంగా పూర్తి చేశారు. రామాలయం అభివృద్ధి2027 లో గోదావరి పుష్కరాలు వస్తున్న సందర్భంగా భద్రాచలం ఆర్డీవోగా బాధ్యతలు నిర్వర్తించి రామాలయం పట్ల పూర్తి అవగాహన ఉన్న దామోదర్ రావు ఆధ్వర్యంలో దేవాలయం అన్ని విధాల అభివృద్ధి చెంది గోదావరి పుష్కరాలు వస్తున్న సమయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో రామాలయం నిర్వాహణ జయప్రదంగా ముగిస్తారని భక్తులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతిపత్రం అందించిన కాలనీ వాసులతో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 04**





సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ నగర్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని వారు ఎదుర్కొంటున్న నాలా సమస్యపై చర్చించి నాలా పై ఎటువంటి స్లాబ్ నిర్మాణాలు చేపట్టవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై కమిషనర్ తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సతీశ్,శ్రీకాంత్,జాకోబ్, గపూర్, కమల్, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, రవి, విశ్వనాథం, ఇర్ఫాన్, రాజు, శ్రీనివాసరెడ్డి, సిహెచ్ రాజు, రఘు, విజయ్, సురేష్, సతీష్, సోహెల్,మధు, బాబన్న,రాజు, ముంతాజ్, అనురాధ, అనిత, బుజ్జి, లలిత, నర్సమ్మ పుష్పమ్మ, లేక, స్వాతి మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో 15 వార్డు పరిధిలో రెడ్డి నాయక్ కాలనీలో లబ్ధిదారులు బోస్ రమాదేవి భర్త రవి ఓర్స్ సరూప భర్త మోహన్ గత కొన్ని సంవత్సరాలుగా సంతల్లు లేక కిరాయిలకుంటూ జీవిస్తున్న దంపతులకు సొంత ఇల్లు కల కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో ఇల్లు నిరుపేదలకు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని లక్ష్యంతో 15వ వార్డు పరిధిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు వార్డు ఆఫీసర్ ఆధ్వర్యంలో సాంక్షన్ లెటర్ ఈరోజు నిజమైన లబ్ధిదారులకు అందజేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి ఒక్కటి నిరుపేదల్ని ఉద్దేశించి చేపట్టిన కాబట్టి రాబోయే




స్థానిక ఎలక్షన్ లో కూడా ప్రజలు సహకరిస్తారని ఆశిస్తూ నిజమైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఇదొక ఉదాహరణ గత 20 సంవత్సరాల నుంచి ఇండ్లు లేక బాధపడ్డ నిరుపేదలకు ఇల్లు వచ్చినందుకు వారు ఆనందం వ్యక్తం చేసి సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు పార్లమెంటు సభ్యుడు కోరిక బలరాం నాయక్ కి మరియు శాసనసభ్యుడు మన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కి మన డిసిసి ప్రెసిడెంట్ జేన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ 15వ వార్డు ఇంచార్జ్ సంపంగి రామచంద్ర మహబూబాబాద్ జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నూర్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంద్రమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# హాలో బీసీ ఛలో ఢిల్లీ

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5**



మహబూబబాద్ జిల్లా అధిక సంఖ్యలో తరలి వెళ్లిన హలో బీసీ ఛలో ఢిల్లీ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి 5, 6, 7, తారీఖు నాడు జరిగే బీసీల 42% రిజర్వేషన్ పార్లమెంట్లో బిల్లు ఆమోదం కావడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఢిల్లీ పోరుబాట కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుంచి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు... మహబూబాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి మల్లయ్య, ఇనుగుర్తి మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, మండల ప్రెసిడెంట్ అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల ప్రెసిడెంట్ కురేల్లి సతీష్, నేల్లికూదురు మండల ప్రెసిడెంట్ గొల్లపల్లి ప్రభాకర్, బయ్యారం మండల ప్రెసిడెంట్ కంబాల ముసలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, నాయకులు, జమిల్, ఇంద్రారెడ్డి, ఫెరోజ్ పాషా,ఖాజా, బండారు దయాకర్, బంజర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మొజు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం సబ్ కలెక్టర్ గా మృణాళ్ శ్రేష్ఠ ఐఏఎస్



**జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 04 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాచలం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మృణాళ్ శ్రేష్ఠ ఐఏఎస్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి మొక్కను అందజేశారు

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం,

- **అర్హతకు మించి వైద్యం చేయరాదు,**
- **ఆర్.ఎం.పి వైద్యుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన::జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5**

మహబూబాబాద్ జిల్లా,జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డి.ఎస్.పి తిరుపతిరావు, ఐఎంఐ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సి డబ్ల్యూ సి మెంబర్స్, సంబంధిత వైద్య అధికారులు, లతో కలిసి జిల్లాలోని ఆర్ఎంపి లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లింగ నిర్ధారణ పరీక్షలు, అర్హతకు మించి వైద్యం





చేయడం అని తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ సూచనల ప్రకారం మాత్రమే వైద్య సేవలు కొనసాగించాలని ఆయన అన్నారు, కొన్ని కొన్ని సందర్భాలలో క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి సెంటర్లను సందర్శించగా అనధికారికంగా వైద్య సేవలు కొనసాగిన దృశ్యాలను గమనించడం జరిగిందన్నారు, అట్టి చర్య ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని ఆయన ఆర్ఎంపి వైద్యులను ఆదేశించారు, డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి వైద్యుల సేవలు బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలి అని చెప్పారు, కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవలు అందించారని వారికి గుర్తుకు చేశారు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, మెంబర్స్ పరికిపండ్ల అశోక్, అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సంబంధిత వైద్యుడు ప్రోగ్రాం అధికారులు ఆర్ఎంపి వైద్యులకు తగు సూచనలు చేశారు, ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కె ప్రసాద్, రాజు,సిబ్బంది ఆర్ఎంపి వైద్యుల సంఘం నుండి రవీంద్రాచారి, నజీర్, అధిక సంఖ్యలో ఆర్ఎంపి, పి ఎం పి వైద్యులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహొత్సవం

- **ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.05) జనసముద్రం న్యూస్**



దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సిద్ధార్థ నగర్ కాలనిలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజలందరు అష్ట ఐశ్వర్యలతో కాలని వాసులు ఆయురారోగ్యాలతో ఎప్పుడు సంతోషంగా ఉండాలని,కోరుకుంటూ ఆ దేవి ఆశీస్సులతో విగ్రహాన్ని విరాళంగా ఇచ్చె విధంగా నన్ను ఆశీర్వదించిన ఈ పోచమ్మ తల్లికి మరోక్క భక్తీతో నమస్కరించుకుంటునని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్,దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ,ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,బిలకంటి ధర్మేందర్,మున్సిపాలిటీ కార్యవర్గ సభ్యులు మరియు బూత్ అధ్యక్షులు చక్రపాణి,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందడం జరిగింది.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- **ప్రతి గూడెం లో ఆదివాసీ జెండా ఎగురవేయండి**
- **ఆదివాసీ సంఘాల పిలుపు**

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 5**

గంగారం మండల కేంద్రంలో సోమవారం తుడుం దెబ్బ ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9 న అన్ని ఆదివాసీ సంఘాల ఆద్వర్యంలో గంగారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు దొర



పటేళ్లు యువత పీసా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు.కాంగ్రెస్ నాయకులు బీఆర్స్.బిజెపి న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి యాదేగిరి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుమ్ దెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం .గంగారం మండల అధ్యక్షులు పెనుక వెంకన్న ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకుడు రాంచందర్ ఏఈసిఈ గంగారం మండల అధ్యక్షులు చుంచ శ్రీనివాస్.ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ సువర్ణపాక పాపారావు.మహేందర్ ఇర్ప సూరయ్య సారయ్య తదితరులు పాల్గొన్నారు

# అమ్మ లేకుంటే ఈ సమాజం లేదు. చెట్లు లేకుంటే ఆక్సిజన్ లేదు........

- **హరిత మిత్ర అవార్డు గ్రహీత (రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది 2018)**

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 5**



మానుకోట పట్టణంలో తీగల సత్యనారాయణ కాలనీలో టీచర్ ఏడెల్లి యాకయ్య. పద్మ దంపతుల నూతన గృహ ప్రవేశం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి వారికి గులాబి మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత. (రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డు 2018) దైద వెంకన్న. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.....మానవులు చేసిన తప్పిదాలకు ఈ రోజు మొక్కలు నాటే పరిస్థితి వచ్చిందని కాబట్టి ప్రతి ఒక్కరు మన తప్పిదాలను తెలుసుకొని ఏదో ఒక సందర్భంలో మొక్కలు నాటాలని అన్నారు.అమ్మ మనకు జన్మనిస్తే చెట్టు గాలిని ఇచ్చి మనకు పునర్జన్మ ను ఇస్తుందని అందుకే అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తెలుకుంట్ల సునీత.కుమారుడు నవీన్ పాల్గొన్నారు.

# పర్శిక రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 4**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో కాచినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పర్శిక రాజు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు. పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. మిరియాలపెంట మాజీ ఎంపీటీసీ సనప సోమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తిని రామ్మూర్తి గౌడ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు తగిరా నిర్మల రెడ్డి బయ్యారం టౌన్ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు సింగారం మాజీ ఎంపీటీసీ గంగావత్ గోపాల్ నాయక్ బొగ్గరపు నాగేశ్వరరావు జగత్రావుపేట మాజీ సర్పంచులు కారం భాస్కర్ పూసం మనమ్మ రమేష్ బయ్యారం మండల జగ్గు తండా బొల్లి



వెంకటకృష్ణ తునికిపాటి నాగేందర్ తునికి పార్టీ క్రాంతి షైక్ సైదులు ఎలాగోటి సునీల్ షైక్ జాహిర్ సాలం కృష్ణ ముందగాలా ఆనంద్ సింగ్ సిద్దు మాజీ యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్ సొసైటీ డైరెక్టర్ గాడిదల కేతమ్మలు నద్దునూరి యశోద లింగయ్య కోడి అరుణ్ యాదవ్ తొట్టి అశోక్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకలు ఉప్పలయ్య తొట్టి చిన్న అశోక్ గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులు విష్ణు సాంబశివరావు బాలాజీ పేట మాజీ ఉపసర్పంచ్ తంగేళ్ల పెల్లి వీరభద్రం బూత్ కన్వీనర్ బండి యాదగిరి నవీన్ గణేష్ బోడ రాములు మక్కు బండి మల్లయ్య మురళి కొమరయ్య రామచంద్రాపురం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ పేరం నాగరాజు దారావత్ వినోద్ ఆంగోత్ కేసు భూక్యా హర్రామ్ వాగబోయిన భద్రయ్య సింగారం దొర స్వర్ణపాక అశోక్ పటేల్ మోకాళ్ళలో సీతారాములు ఈసాల చంటి వట్టం రామస్వామి గట్ల నాగన్న దేవి రవి నేత గాని మహేష్ నేతగాని వెంకటేశ్వర్లు యూసుఫ్ చింత ప్రసాద్ ఏప నాగేశ్వరావు అల్లెం సాంబశివరావు అల్లెం హనోకు తాటి శ్రీకాంత్ పాయం సమ్మయ్య కోటం బాలకృష్ణ కొట్టం శ్రీకాంత్ కొట్టం ప్రసాద్ పాయం కమలాకర్ ఇరుప సారయ్య సురబాక జీవన్ అరెం నాగేశ్వరావు కొడెం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆడబిడ్డలకు అండగా - షీ టీమ్స్

- **జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్**
- **మహిళల, బాలికల భద్రతకె- షీ టీమ్స్**
- **మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.**
- **ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 05**

మహబూబాబాద్ షీటీమ్స్ జనవరి-టు జూన్ నెల వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాలు-65 జిల్లా వ్యాప్తంగా 30 ఎఫ్ఐఆర్ లను నమోదు చేయడం జరిగినది. రెడ్ హాండెడ్ గా మొత్తం 33 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. షీ టీమ్స్ బృందాలు 65 అవగాహన కార్యాక్రమాలను ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది.

**ఈ సందర్భగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...**

ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712656935, పోలీస్ లకు ఫోన్ చేసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి ఫోన్ నెంబర్స్, పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్ళల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉదాహరణకు మహబూబాబాద్ పట్టణంలో లో ఒక గురుకుల పాఠశాల విద్యార్థిని ని ఒక వ్యక్తి వేధిస్తున్నాడ ని సమాచారం ఇవ్వగా వెంటనే అట్టి వ్యక్తి వివరాలు తెలుసుకొని అతన్ని పిలిపించి వార్నింగ్ ఇవ్వడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని ఒక గురుకుల కాలేజీ విద్యార్థిని తన సహచర విద్యార్థిని కోసం వచ్చే తన యొక్క బంధువు అయిన వ్యక్తి పరిచయమై అదే క్రమంలో తన యొక్క ఫోన్ నెంబరు తెలుసుకొని తనను ప్రేమించమని వేధించడం మొదలుపెట్టాడు ఈ విద్యార్థిని భయపడి ఇట్టి విషయాన్ని తన తల్లిదండ్రుల దగ్గర దాచి పెట్టింది తర్వాత కొన్ని రోజులకు ఇంట్లో చెప్పగా వారు షి టీమ్ ని సంప్రదించడం జరిగింది వెంటనే వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి ఇట్టి సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెంటనే ఆ వ్యక్తి వివరాలు తెలుసుకొని పిలిపించి వారి తల్లిదండ్రులను కూడా పిలిపించి కౌన్సిలింగ్ మరియు వార్నింగ్ ఇచ్చి మరల ఆ విద్యార్థిని జోలికి పోకుండా చేయడం జరిగింది. మరొక కేసు విషయం చూసినట్లయితే జిల్లాలోని ఒక ప్రముఖ గుడి దగ్గర ప్రాంతంలో అమ్మాయిలని ఆకతాయిలు వేధిస్తున్నారని సమాచారం తెలుసుకుని వారిపై నిఘా వేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది అట్టి వ్యక్తులని తీసుకువచ్చి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ మరియు వార్నింగ్ ఇవ్వడం జరిగింది అవగాహన కార్యక్రమాలతో ముందుకు... షీ టీమ్స్ ప్రత్యేక అవగాహనకార్యక్రమాలను రూపొందించుకొని ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది వివిధ రూపాలలోతమ అవగాహన కార్యక్రమాలను షీ టీమ్స్ రూపొందిస్తుంది. భవిష్యత్తులో ఎలానిలదొక్కుకోవాలి,ఏవిధమైన ఇబ్బందులకు ఎదురవుతాయి, వాటి పరిణామాలుభవిష్యత్తు పైన ఎలా ప్రభావం చూపుతాయి అని షీ టీమ్స్ వివరిస్తాయి. మహిళల పట్ల ఎవరైనా ఇబ్బందులు సృష్టించాలన్న ఒకింత భయం పుట్టేలా అవగాహనకార్యక్రమాలను వీరు నిర్వహిస్తారు. ఆడబిడ్డలకు అండగా ఉండటమే ప్రధాన లక్ష్యం అని షీ టీమ్స్ ఎస్సై సునంద ఆర్ ఎస్ ఐ అన్నారు, జిల్లాలో సిబ్బంది మఫ్టీలో విధులు నిర్వహిస్తారు అని ఆకతాయిల పట్ల కఠినంగా ఉంటారు అని వారుతెలిపారు.స్థానిక పోలీసులు సహకారం, ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలతోసేవలు అందిస్తానని తెలిపారు. ఫిర్యాదు చేయడానికి షీ టీమ్స్ కేంద్రం అందుబాటులోఉందని ఎస్సై సునంద అన్నారు ఈ షీ టీం బృంద%శీ% ఎస్సై ఆధ్వర్యంలో పని చేయడం జరుగుతుంది

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

- **అధికారుల ను అభినందించిన జిల్లా ఎస్పీ**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5**

మహబూబాబాద్: ఆంధ్రప్రదేశ్ మరియుతెలంగాణ రాష్ట్రాలలో పలు జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్ రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన ఘటనలో, మహబూబాబాద్ టౌన్ పోలీసులు అపూర్వమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రాజమహేంద్రవరం, దేవి చౌక్ (ఆంధ్రప్రదేశ్) కు చెందిన గొర్రెల చిన్నబాబు తండ్రి పేరు వెంకటేశ్వర్లు, వయసు 32) అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈరోజు అనగా సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ఎస్ఐ శివా మరియు అతని సిబ్బంది నర్సంపేట బైపాస్ లో



వాహన తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా హెూండా షైన్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు గతంలో చేసిన 6 దొంగతనాలను కూడా ఒప్పుకున్నాడు. అతడు చేసిన 06-దొంగతనాలకు సంబంధించిన దొంగలించిన వస్తువులను స్వాధీనపరచుకుని, కోర్టు కు అప్పగించనైనదని తెలియపరచినారు.

**స్వాధీనపరచుకున్న వస్తువులు:**

2025 మే 31న డోర్నకల్ లో దొంగిలించిన హెూండా షైన్ ద్విచక్ర వాహనం మహబూబాబాద్, రామచంద్రాపురం లో దొంగిలించిన బంగారం 4.5 గ్రాములు, వెండి 8 గ్రాములు మహబూబాబాద్ ఆర్టీసీ కాలనీ నుంచి దొంగిలించిన మొత్తం 40 తులాల బంగారు ఆభరణాలు దొంగతనాల మొత్తం విలువ: రూ. 1,00,000/- అంతేకాకుండా, నిందితుడు నర్సంపేట మరియు కోదాడలో చేసిన రెండు నేరాలనూ ఒప్పుకున్నాడు. పూర్తి వివరాలను డి.ఎస్.పి తిరుపతిరావు వెల్లడించారు. ఈ సమావేశంలో సిసిఎస్ సీఐ , టౌన్ డిఎస్పి, రూరల్ సీఐ, టౌన్ ఎస్ఐ మరియు కానిస్టేబుల్స్ తదితరులు ఉన్నారు. ఈ కేసులో తీవ్ర విచారణ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసుల సీసీఎస్ ల, బృందానికి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసులు చూపిన చొరవ, కట్టుదిట్టమైన నిఘా మరియు సమర్థతను ఆయన కొనియాడారు

# విద్యా హెర్బ్స్ పరిశ్రమలో ఎన్. డి. ఆర్. ఎఫ్(జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) అధికారులతో మాక్ డ్రిల్ నిర్వహించారు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5**

మహబూబాబాద్ జిల్లా ఎన్. డి. ఆర్. ఎఫ్ బృందం ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ, తక్షణ చర్యలు, సహాయ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ప్రకృతి విపత్తులు, ముఖ్యంగా వరదలు, భూకంపాలు, తుపాన్లు అగ్ని కి సంబంధించినటువంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి మహబూబాబాద్ జిల్లా లోని మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోనీ విద్యా హెర్బ్స్ పరిశ్రమలోనీ సిబ్బంది మరియు లేబర్ తో వివరంగా చర్చించారు. ఎన్. డి. ఆర్. ఎఫ్ బృందం విపత్తు సమయంలో ప్రజలను రక్షించే విధానాలు, సహాయ చర్యలు, అత్యవసర సేవల అందుబాటును మెరుగుపరచడం, విపత్తు నివారణ చర్యలపై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించింది. అలాగే, మునుపటి అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, విపత్తు నిర్వహణలో మెరుగైన విధానాలను అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి శ్రీమన్నారాయన్ రెడ్డి ఎన్. డి.



ఆర్. ఎఫ్ ఇన్స్పెక్టర్ భూపేంద్ర కుమార్,ఎస్.ఐ నరేందర్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలోనీ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విద్యా హెర్బ్స్ పరిశ్రమలో అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, విపత్తు సమయంలో వేగంగా స్పందించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు, అప్రమత్తతతో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. ఎన్. డి. ఆర్. ఎఫ్ బృందం త్వరలో జిల్లాలో విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ (అభ్యాసం) నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో 20 మందితో కూడిన ఎన్. డి. ఆర్. ఎఫ్ సిబ్బంది ఈ రోజు నుండి ఆగస్ట్ 14 వ తేదీ వరకు మునిసిపాలిటీలలో, గ్రామాలలో అవేర్నేస్ కార్యక్రమాలు నిర్వహిస్తారని వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందులో పాల్గొని ఏదైనా విపత్తు సమయంలో తక్షణ సహాయం పై శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి శ్రీమన్నారాయన్ రెడ్డి ఎన్. డి. ఆర్. ఎఫ్ ఇన్స్పెక్టర్ భూపేంద్ర కుమార్,ఎస్.ఐ నరేందర్ సింగ్, జిల్లా పరిశ్రమల విభాగంలోని ఈడిసి మేనేజర్ మహేష్ మరియు అసిస్టెంట్ మేనేజర్ నిఖిల్ ఇతర ఎన్. డి. ఆర్. ఎఫ్ అధికారులు మరియు విద్యా హెర్బ్స్ పరిశ్రమల అధికారు సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాద్రి టౌన్షిప్ లో బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో తీజ్ పండుగ ఉత్సవాలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.05) జనసముద్రం న్యూస్**



పోచారం మున్సిపాలిటీ వెంకటాద్రి టౌన్షిప్ లో బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రు నాయక్ , మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ , మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూక్య రాజేందర్ నాయక్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ సుందర్ నాయక్ అజ్మీర్ కృష్ణమూర్తి గుగులోతు ప్రశాంత్ నాయక్ జనరల్ సెక్రెటరీ బానోతు శ్రవణ్ నాయక్ భూక్య శ్రీను నాయక్ గుగులోతు మోతిలాల్ నాయక్ బానోతు బాలియా నరేష్ నాయక్ రమేష్ నాయక్ శివాజీ నాయక్ రామేష్ నాయక్ రాజేష్ నాయక్ శివా నాయక్ దేవేందర్ నాయక్ ఎల్ శ్రీను నాయక్ బి శ్రీను నాయక్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

- **గత బిఆర్ఎస్ ప్రభుత్వం డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను అందించాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.05) జనసముద్రం న్యూస్**

భువనగిరిలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగన్నగూడెంలో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి పరిశీలించి,గత బిఆర్ఎస్ ప్రభుత్వం డ్రా ద్వారా ఎంపిక చేసిన 444 మంది లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను అందించాలని,అదే విధంగా మొన్న స్థానిక ఎమ్మెల్యే పర్యటించి,గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులలో కూడా మార్పులు చేర్పులు ఉంటాయని,కొన్ని మరొచ్చు అని మీడియాకి చెప్పడం జరిగింది.అలా ఎలాంటి



అవకతవకలు జరగకుండా గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించాలని,భువనగిరి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ విధంగా అయితే లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకొని బిల్లులు ఇప్పిస్తామని చెప్పారు.అదే విధంగా ఇప్పుడు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ నాయకులకు డబ్బులు వచ్చే విధంగా కొన్ని ఇళ్లను మార్పులు చేర్పులు చేస్తామని ఎమ్మెల్యే మాటలు అలా అనిపిస్తున్నాయని,ఇలాంటి చర్యలను ఖండిస్తున్నాము,ఏ ఒక్క లబ్ధిదారున్ని మార్చిన రానున్న రోజుల్లో అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది.అదేవిధంగా నాణ్యతలేని పనులను చేస్తున్నారని,వారం రోజుల క్రితం నిర్మించిన డ్రైనేజీ కూలిపోయి కనిపిస్తున్నాయి.కావున నాణ్యతతో పనులు చేయాలని,అక్కడ ఉన్న కాంట్రాక్టర్ యొక్క సూపర్వైజర్ కి తెలియజేయడం జరిగింది.అనంతరం కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి,పెండింగ్ త్వరగా పూర్తిచేసే విధంగా మరియు నాణ్యత లోపంగా చేస్తున్న పనులపై చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించుటకు ప్రత్యేకంగా పంచాయతీరాజ్ ఇంజనీర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )**




ఆగస్టు 1 వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో. ప్రస్తుతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు అత్యుత్తమ సంరక్షణను అందించడంలో అనేక సవాలను ఎదుర్కొంటున్నారని ప్రసవం అలాగే ప్రసవానంతర కాలంలో పిల్లల కోసం కొనసాగుతున్న సంరక్షణ కూడా చాలా ముఖ్యమైనదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం 33 వ వార్డు లో గల అంగన్వాడి సెంటర్లో ఆడపడుచులకు శ్రీమంతాలు చిన్న పిల్లలకు అన్నప్రాసన చేపట్టారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం సాయిస్వరి సూపర్వైజర్ ఏ భారతి అంగన్వాడి టీచర్ జయ నీలిమ 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిటిమెళ్ళి రంజిత్ గుప్తా కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి త్వరగా జైలు నుండి విడుదల కావాలని ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేస్తున్న మాజీ శాసనసభ సభ్యులు శ్రీ డాక్టర్ సునీల్ కుమార్

జనసముద్రంన్యూస్ బంగారు పాల్యం ఆగస్టు 5

చిత్తూరుజిల్లాపూతలపట్టునియోజకవర్గంబంగారుపాలెం మండలం మొగిలి వెంకటగిరి పంచాయతీలో వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి అధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ రాముల వారి గుడి దగ్గర ప్రత్యేక అభిషేకం మరియు పూజలు చేసి 1116 టెంకాయలు కోట్టిన పూతలపట్టు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టుకు గురైన రాజంపేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి ని 17 రోజులైనా కూటమి ప్రభుత్వం నిర్బంధంలో ఉంచడం ఎంతవరకు న్యాయమని పత్రిక ముఖంగా తెలిపారు. పెద్దిరెడ్డి కుటుంబం పై కక్ష గట్టి వారి కుటుంబాన్ని అభాసు పాలు చేయాలని ధోరణితో పుటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా సంబంధంలేని కేసులో ఇరికించి నారావారి కుటుంబం ఆనందం పొందుతుందని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. కోర్టు నందు తక్షణమే విచారణ జరిపి ఆయనను విడుదల చేయాలని మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని సునీల్ కుమార్ తెలిపారు. మిథున్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ



నినాదాలు చేశారు. వెంటనే విడుదల చేయాలంటూ కార్యకర్తలు హెూరెత్తించారు. కార్యక్రమంలో పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, మాజీ శాసన సభ్యురాలు లలితా థామస్, మాజీ జడ్పీ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా, మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, రాష్ట్ర రైతు నాయకులు ప్రవీణ్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అమర్నాథ్,శరత్ రెడ్డి,కోఅప్షన్ మెంబర్ అన్ను,జిల్లా కార్యదర్శి గోవిందస్వామి, ప్రసాద్ రెడ్డి శ్రీనివాసులు,అరుణామల్ రెడ్డి,హేమ



చంద్రా,బి పాల్యం వైస్ సర్పంచి ఆర్ కామరాజు, వైస్ సర్పంచ్ కుమారస్వామి, కమలాపతి రెడ్డి, పాలాక్షి రెడ్డి, మండల యువత అధ్యక్షులు గజేంద్ర, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు వాణిప్రియా, వాణిజ్య విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, సురేంద్ర, గోవిందన్,రఘుపతి రాజు, మైనార్టీ అధ్యక్షులు షాకీర్ , జగదీష్,భగత్, ముబారక్, విజయ్, రఘు, జగదీష్, కిరణ్ అజయ్, లాలు, బాలాజీ, రమణా, ఖాదర్,మొగిలి రెడ్డి, తెలగం నాగభూషణం, శివా, కుట్టి రాయల్, తదితర నాయకులు పెద్ద ఎత్తున మహీళా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నెత్తురు ఒడిసిన కదిరి- మదనపల్లి జాతీయ రహదారి







- పెద్దపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆర్టీసీ బస్సు ఢీ
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు మృతి
- మదనపల్లి జిల్లా బోధన హాస్పిటల్ లో బంధువుల అర్థనాధలు

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగష్టు 5:

అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రిఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు.

మొలకలచెరువు ఎస్ఐ నరసింహుడు తెలిపిన వివరాలప్రకారంమండలంలోనివేపూరికోటపంచాయితీ, కూటగులోల్లపల్లికి చెందిన వెంకటేష్, తరుణ్, మనోజ్ లు ద్విచక్ర వాహనంలో మొలకల చెరువుకు వెళ్లి వస్తుండగా, ఆర్టీసీ బస్సు పెద్దపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఢీ కొట్టింది. ఈ ఘటనలో అన్నదమ్ములు ముగ్గురు అక్కడి కక్కడే మృతి చెందారని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగి ఒకే కుటుంబంకు చెందిన అన్నదమ్ములు చనిపోయిన వార్త తెలియగానే మృతులబంధువులుమదనపల్లిజిల్లాప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. విగత జీవులుగా పడిన బిడ్డల మృతదేహాలను చూసి గుండె లను బాదుకుంటూ విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలసివేసింది.వారినిఓదార్చడం ఎవరి తరం కాలేదు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన డి.ఎస్.పి

పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఆగష్టు 05:

ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)కార్యక్రమాన్ని మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ నిర్వహించి 75 ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో ఉన్న ఫిర్యాదులపై విచారణ జరిపి తక్షణమే పరిష్కారం చూపాలని,సంబంధిత అధికారులకు డి.ఎస్.పి



సూచించారు.
ఈకార్యాక్రమంలోకుటుంబ కలహాలు,భూసమస్యలు, సైబర్ మోసాలు,ఆస్థి పంపకాలు వంటి వాటిపై



ఫిర్యాదులు అందజేశారు.
ఈకార్యక్రమంలోడి.ఎస్.పి తో పాటు,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాలోని రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతిపత్రం అందించిన వైకాపా చిత్తూరు జిల్లా ఎన్నికల పరిశీలకులు రాజశేఖర్ రెడ్డి

జనసముద్రం న్యూస్, చిత్తూరు ఆగస్టు 5

చిత్తూరు జిల్లా లో ఎరువులు కొరత కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి కలెక్టర్ సుమిత్ కుమార్ కి వినతిపత్రం అందజేసిన పార్టీ చిత్తూర్ పార్లమెంట్ పరిశీలకులు చావా రాజశేఖర్ రెడ్డి, చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం సీ విజయానంద రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్, కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త మరియు గౌరవ ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, మాజీ జడ్పీ చైర్మన్, పాలయకరి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమార్ రాజా, రైతు నాయకులు కృష్ణారెడ్డి, మొదలియార్ రాష్ట్ర విబాగా అధ్యక్షులు జ్ఞాన జగదీష్, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు



విజయసింహారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రెటరీ గాయత్రీ దేవి, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కిషోర్ రెడ్డి, పూతలపట్టు మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, ఐరాల మండల పార్టీ కన్వీనర్ బుజ్జీ రెడ్డి, తవణంపల్లి మండల



కన్వీనర్హరిరెడ్డి,డాక్టర్స్విభాగంఅధ్యక్షులు మణిరాజ్ మండలయువత అధ్యక్షుడు గజేంద్ర, మండల వాణిజ్యవిభాగం అధ్యక్షులు విజయ్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్యానా మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ దూష్యంత్ సింగ్ చౌటాలా అమర రాజా పరిశ్రమలను సందర్శన




జనసముద్రం పూతలపట్టు ఆగస్టు 5

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం లోని అమర్ రాజా పరిశ్రమలను హర్యానా రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ దూష్యంత్ సింగ్ చౌటాలా అమర రాజా గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్, అమర రాజా ఎనర్జీ అండ్



మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ శ్రీ సి నరసింహులు నాయుడు గారితో కలిసి ఈ రోజు తిరుపతి మరియు చిత్తూరు ప్రాంతాల్లో ఉన్న అమర రాజా గ్రూప్ పరిశ్రమలను సందర్శించారు.
తన పర్యటనలో భాగంగా, ఆయన పరిశ్రమల పరిసరాలలోనిర్వహించినపచ్చదనంఅభివృద్ధికార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీ దూష్యంత్ సింగ్ చౌటాలా మాట్లాడుతూ "అమర రాజా గ్రూప్ భారతదేశ వ్యాపార మేధస్సు మరియు సాంకేతిక ఆవిష్కరణలకు ప్రతీక. పర్యావరణ పరిరక్షణ, నాణ్యత ప్రమాణాలు, సమాజ అభివృద్ధి వంటి అంశాల్లో వారు చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమైనది. ఇటువంటిసంస్థలనుసందర్శించడం గర్వకారణంగా ఉంది." అని అన్నారు.
అనంతరందూష్యంత్ సింగ్ చౌటాలా కాణిపాకంలోని ప్రముఖ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ను సందర్శించారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ సిబ్బంది వారికి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

జనసముద్రం న్యూస్ ఆగస్ట్: 05

భద్రాద్రికొత్తగూడెంజిల్లాసోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని పరిశీలనలో భాగంగా ఈవీఎం వీవీ ప్యాట్లు ఉన్న గదిని సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు




సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు
ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ఎలక్షన్సెల్సిబ్బందినవీన్తదితరులు పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లు భక్తికి స్పాట్ కౌన్సిలింగ్

జనసముద్రం న్యూస్ ఆగస్ట్: 05

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భక్తికి
స్పాట్కౌన్సెలింగ్ప్రదేశం కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 11 న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీ బండి శ్రీనివాస్ తెలిపారు
పాలిసెట్ 2025 లో ఉత్తీర్ణులైన వారు పదో తరగతిలో ఉత్తీర్ణులై ఉన్న విద్యార్థులు ఈ నెల 5 నుండి 10 తారికు సాయంత్రము 4 గంటల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ధరఖాస్తు పత్రంతో పాటు అన్నీ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను జత చేయాలనీ కూడా సుచించారు వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ఈ అడ్మిషన్లకు ఒరిజినల్ TC ఇతర ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు

## బురకాయలకోట పెట్రోల్ బంకు వద్ద రోడ్డు ప్రమాదం: వ్యక్తి స్పాట్ డెడ్

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగష్టు 5:

అన్నమయ్య జిల్లా లోని తంబళ్ళపల్లె నియోజకవర్గం, ములకళచెరువు మండలంలోని బురకాయలకోట పెట్రోల్ బంకు వద్ద గుర్తు తెలియని వాహణం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. మరిన్ని వివరాలనూ పోలీసులు వెల్లడించాల్చి ఉందని ములకళచెరువు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. గంటల వ్యవధిలోనే ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలో వేరు వేరు చోట్ల రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి.
ఈప్రమాదల్లో నలుగురు యువకులను మృత్యువు



కబలించడం బాధాకరం.

## పోలింగ్ బూత్ లను పరిశీలించిన ఎస్పీ



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,ఆగస్టు 5:

ఒంటిమిట్ట మండలం జడ్పిటిసి ఉప ఎన్నికల లో భాగంగా సోమవారం కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ కొత్త మాధవరం పోలింగ్ బూత్లను పరిశీలించారు అక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో ముచ్చటించారు .ఉపాధ్యాయ వృత్తిలోఉన్నప్పుడుతనపాతజ్ఞాపకాలను ఉపాధ్యాయులుగా స్టూడెంట్ కి సమాజంలో ఎలా మెలగాలి మెలకువలు సూచనలు ఎస్పీ చేశారు ముఖ్యంగా విద్యార్థినులకు శక్తి ఆప్ గురించి సూచనలు సలహాలు ఇచ్చారు

## పులివెందల ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థులకు వైసీపీ తరఫున బీఫారాల అందజేత ఒంటిమిట్ట,



జనసముద్రం న్యూస్, ఆగస్టు 5:

జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి మరియు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కడప జిల్లా లో జరుతున్న జడ్పీటీసీ ఎన్నికలలో అభ్యర్థులకు బీఫారాలుఅందించారు. పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి గా తుమ్మల హేమంత్ రెడ్డి కి మరియు ఒంటిమిట్ట జడ్పీటీసీ అభ్యర్థి గా ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ల - బి - ఫారం లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ సోషల్ వెల్ఫేర్ ఛైర్మెన్ పులి సునిల్ కుమార్ కార్పొరేటర్ మల్లికార్జున జడ్పీ సీఈవో ఓబులమ్మకు అందచేయడం జరిగింది.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 5

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి కొత్తపల్లికి చెందిన పేయల వెంకటసుబ్బయ్య నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని, వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక కు భూమి పూజ చేసిన సర్పంచ్ పుష్పలత(శివరావు)

జనసముద్రంన్యూస్, కారంపూడి, ఆగస్టు 5:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల సర్పంచ్పుష్పలత( శివరావు) సోమవారం రూ. 15లక్షల రూ.ల నిధులతోనిర్మించే హిందూ స్మశానవాటిక నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందువుల స్మశానవాటిక సరిగా లేకపోవడంతో.. కర్మ, కాండాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం గమనించి.. రాష్ట్ర వాణిజ్య విభాగ



కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య ద్వారా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి దృష్టి కి తీసుకెళ్లగానే శాసనసభ్యులు తక్షణమే స్పందించి రూ. 15లక్షల రూ.ల నిధులను వెంటనే కేటాయించారు. స్మశానవాటిక నిర్మాణ పనులను ఇప్పటినుండే చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. దీంతో ఒప్పిచర్ల గ్రామ ప్రజలు శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

## బి జీ పి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల ఆగస్టు 05,**

మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మలా కిషోర్ అన్నారు మండలంలోని బయ్యనిగూడెం గ్రామంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ టైలరింగ్ శిక్షణ కేంద్రం వద్ద శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను ఆమె చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కుటుంబాన్ని నడిపేందుకు మగవారితో నేడు మహిళలు పోటీ పడుతున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన 33% వాటాలో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు తపన ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ చౌదరిని ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో పోలవరం ఏఎంసీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు జనసేన సీనియర్ నాయకులు మద్దు తేజ మత్తు బాల నాగేశ్వరరావు ఎస్.ఆర్.పి సుభద్ర దేవి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోలిశెట్టి వాసు భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిటికెన రమేష్ సుంకర ప్రసాద్ ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆర్ఐటి ఏసుబాబు కోన రామకృష్ణ చిన్నంశెట్టి నాని కటిక రాధాకృష్ణ బలం నరేష్ చిరవూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బుడ్డా వారి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 5**

రాయచోటిరూరల్ మండలం బుడ్డావాండ్లపల్లె యండపల్లె గ్రామం అన్నమయ్య జిల్లా సోమవారం మధ్యాహ్నం రాయచోటి రూరల్ మండలం యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లెలో జరిగిన వివాహ రెసెప్షన్ బుడ్డా రామిరెడ్డి గారి కుమార్తె అపర్ణ రెడ్డి హేమంత్ రెడ్డి ల వివాహ రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ



శుభాకాంక్షలు తెలియజేశారు



# నూతన బోరును ప్రారంభించిన మండిపల్లి

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 5**

రాయచోటి రూరల్, గొర్ల ముదివేడు కస్పా నందు ప్రజల దాహార్తి తీర్చడానికి ఈరోజు మధ్యాహ్నం నూతన బోరును ప్రారంభించిన టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" ఈ సందర్భంగా గ్రామ ప్రజలుమండిపల్లికిప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# అనారోగ్యంతో మరణించిన టిడిపి కార్యకర్త అమానుల్లా కుటుంబాన్ని పరామర్శించిన మండిపల్లి హరితమ్మ మరియు నిశ్చల్ నాగిరెడ్డి

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ , ఆగస్ట్ 05**

చిన్నమండెం మండలం, చాకిబండ గ్రామం లో ఇటీవల అనారోగ్యంతోటిడిపికార్యకర్తఅమానుల్లామరణించడంతో వారి కుటుంబాన్ని ఇవాళ పరామర్శించి, వారి కుటుంబానికి భరోసానిచ్చిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి మండిపల్లి హరితమ్మ మరియు టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి...



# గొట్టిపాళ్ళ గ్రామదేవత సత్తెమ్మ తల్లి బోనాల వేడుకలో పాల్గొన్న గంధం మల్లయ్య, జనసేన నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, ఆగష్టు 5, వెల్దుర్తి మండలం :**

పల్నాడుజిల్లామాచర్లనియోజకవర్గంవెల్దుర్తిమండలంలోని గొట్టిపాళ్ళ గ్రామంలో గ్రామదేవత సత్తెమ్మ తల్లి బోనాల వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సత్తెమ్మ తల్లి కి బోనాలు సమర్పించటం జరిగింది. గ్రామ పెద్దలు గంధంమల్లయ్య,బూసారామాంజనేయులు ని శాలువాతో సత్కరించారు.

ఈ బోనాల వేడుక కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బూసా రామాంజనేయులు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గొట్టిపాళ్ళ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం, కృతజ్ఞతలు తెలియజేసిన పల్నాడు ప్రాంత రైతులు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం , ఆగష్టు 5:**

వరికిపూడిసెలప్రాజెక్టు నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్న వేళ.. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ కు రూ 14.81 కోట్లను ఆ శాఖ ఖాతాలో కూటమి ప్రభుత్వం జమ చేసిన సందర్భంగా పల్నాడు ప్రాంతం రైతులు ప్రాజెక్టు నిర్మాణం జరుగు ప్రదేశాన్ని సందర్శించి, కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులుజూలకంటి బ్రహ్మానందరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, కృతజ్ఞతలు తెలిజేశారు.



# విద్యార్థుల సమగ్రవికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఆగస్టు 05:-**

విద్యార్ధుల సమగ్రవికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు.

సోమవారం పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు,కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ (నాసిన్ – నేషనల్ అకాడమీ అఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్స్ అండ్ నారకోటిక్స్) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 2025 -26 విద్యా సంవత్సరానికి తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ముఖ్య అతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసం కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు.తెలుగు,ఇంగ్లీష్,హిందీ మాధ్యమ విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా భాషాపరంగా,అభ్యాసపరంగా వారిని సమానంగాతీర్చిదిద్దేప్రయత్నంకొనసాగుతోందన్నారు. మన ప్రాంతానికి ప్రత్యేకించి నాణ్యమైన ఇంగ్లీష్ విద్య అవసరం ఉంది.గ్లోబల్ స్థాయిలో ఎదగాలంటే భాషా





సామర్థ్యం తప్పనిసరి.అయితే అదే సమయంలో తమమాతృభాష తెలుగు మీద గౌరవం కోల్పోకుండా, రెండుభాషల్లోనూచక్కటిప్రావీణ్యంపెంపొందించేందుకు పాఠశాలలోని అధ్యాపకులు కృషి చేయాలన్నారు. పేరెంట్స్టీచర్స్మీటింగ్లద్వారాతల్లిదండ్రులు,బోధన సిబ్బంది మధ్య పరస్పర అవగాహన పెరుగుతుంది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో సమాజం మొత్తం భాగస్వామిగా ఉండాలని కలెక్టర్ సూచించారు.గతంలో జాతీయ రహదారి పక్కన కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయించామని అయితే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాసిన్ వెనుక వైపు భూమిని కేటాయించిఒకేప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ హైవే ప్రక్కన ఉండే విద్యా సంస్థల కోసం భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

విద్యతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో రాణించడానికి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.క్రీడలు విద్యార్థుల ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో ఇంటివద్దతల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుందన్నారు. ముందుగాజ్యోతిప్రజ్వలనతోకార్యక్రమంప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో నాసిన్ జాయింట్ డైరెక్టర్ డి.సత్య దివ్య రమ్య,డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణా రావు, గోరంట్ల తహశీల్దార్ మారుతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లె లో ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో మమేకమైన గడికోట శ్రీకాంత్ రెడ్డి, సుగవాసి బాల సుబ్రమణ్యంలు

**రాయచోటి జనసముద్రంన్యూస్ ఆగస్టు 5**

రాయచోటి మండలం యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లెలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం లు పర్యటించారు. ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో గడికోటశ్రీకాంత్ రెడ్డి, సుగవాసి బాల సుబ్రమణ్యం లు మమేకమయ్యారు.ప్రజల కష్ట నష్టాలను అడిగి తెలుసు కున్నారు.

వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యంలు యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లె కు చెందిన బుడ్డా రామిరెడ్డి కుమార్తె అపర్ణ, మహేష్ ల వివాహ రిసెప్షన్ కు శ్రీకాంత్ రెడ్డి, బాలసుబ్రమణ్యం,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి,



పల్లపు రమేష్ లు హాజరై వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వైఎస్ఆర్ సిపి ఐటి వింగ్ ధర్మారెడ్డి,



మాజీకౌన్సిలర్ఆనందరెడ్డి,నాయకులుశ్రీనివాసులు రెడ్డి, అమరనాధ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నిమ్మనపల్లె శ్రీనివాసులు రెడ్డి, మారం.రామాంజులు రెడ్డి, యర్ర బయన్న, నల్ల బయన్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



- ఆగస్టు 7,8వ తేదీల్లో వినకొండ లో జరిగే బహిరంగ సభ కు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి
- సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు పిలుపు

**జనసముద్రంన్యూస్, ఆగష్టు 5 :**

పల్నాడు జిల్లా మాచవరం లోని చిత్రాలేసియన్ రాయల్ మిల్లు లో పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభల జయప్రదం చేయాలని సత్యనారాయణ రాజు మాట్లాడుతూ వినుకొండలో ఆగష్టు 7, 8 తేదీల్లోజిల్లామహాసభలుఘనంగా జరగనున్నాయని.. .7వతేదీనర్యాలీ,బహిరంగసభ,8వ తేదీన ప్రతినిధుల సభ జరుగుతుందని ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, ఎక్స్ ఎమ్మెల్యే,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జంగాల అజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం దేశ స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. వందేళ్ళ భారత గడ్డపై ఎనలేని పోరాటాలు, త్యాగాలు చేసినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. రాజభరణాల రద్దు, బ్యాంకులు జాతీయకరణం, పేదలకు భూములు పంచడంలో అగ్రగామిగా నిలిచినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. పలనాడు జిల్లా సమగ్ర సమగ్రాభివృద్ధిలో ఎన్నో పోరాటాలు, ఎన్నో మైళ్ళు రైళ్ళు సాగించినటువంటి పార్టీ సిపిఐ అని, సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాన్ సైదా, సిపిఐ మండల కార్యదర్శి రోద్ద అంజిరెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్, రమణారెడ్డి, నాగేశ్వరావు అచ్యుత్ రెడ్డి, పిచ్చిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి ఐసిడిఎస్ ఎదురుగా ఫోన్లు చూపిస్తున్న దృశ్యం.

- యాప్ లు గోల తగ్గించవలసిందే. అంతవరకు పోరాటం ఆగదు?
- సిఐటియు జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్

**జనసముద్రం న్యూస్ జూలై 5**

అల్లూరిజిల్లా,చింత పల్లి సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐసిడిఎస్ పిఓలకు ఆఫీసులకు సరిగ్గా పని చేయని సెల్ ఫోన్ మాకు వద్దని అంగన్వాడీలు సంబంధిత ఐ సి డి స్ పిఓ లకు ఆఫీసుకి కట్టకట్టి ఫోన్లు ఇవ్వడం జరిగింది. చాలా చోట్ల ఫోన్లు తీసుకోవడానికిఐ సి డిఎస్ సిబ్బంది నిరాకరించారు. అయినా అంగన్వాడీలు ఆఫీస్ ముందే భీష్మించి





కూర్చున్నారు. ఐసిడిఎస్ పిఓ ఆఫీసు రూమ్ లో కట్ట కట్టి ఉంచి ఫోటో తీసుకున్నారు.

ఈ ఫోన్లు మాకొద్దు అంటూ అంగన్వాడీలు నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడిన చిన్నయ్య పడాల్ అంగన్వాడీలకు ప్రభుత్వం 5 యాప్ లు ఇచ్చి మానసిక శోభకు గురి చేస్తుందని మండిపడ్డారు. చాలాతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమీప్రభుత్వానికిఅధికారుల కు విన్నవించుకున్న పరిష్కారం చేయడానికి ముందుకు రాలేదని మండిపడ్డారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఈపోరాటంఆగదనిఈ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. గడుతూరి సత్యనారాయణ. ప్రాజెక్టు కార్యదర్శి రాములమ్మ. పెద్ది. గసాడి లక్ష్మి. సత్యవతి. ఇందు. ప్రసన్న. మరియు అంగన్వాళ్ళందరూ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ డిమాండ్ డే ను జయప్రదం చేయండి. వెంటనే నూతన అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి

**జనసముద్రంన్యూస్, ఆగష్టు 5, మాచర్ల :**

జర్నలిస్ట్ డిమాండ్ డే ను జయప్రదం చేయాలని, హెల్త్ కార్డులు రెన్యువల్ చేయాలని, ఆక్సిడెంట్ పాలసీ పునరుద్ధరించాలని వాటితో పాటు జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న వివిధ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు పిలువు మేరకు ఆగస్టు 5 న జరుగు జర్నలిస్ట్ డిమాండ్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఏపీయుడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సిటీ కేబుల్ కార్యాలయం వద్దకు చేరుకుని ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గం సభ్యులు 10గంటల కల్లా హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మురళి, రాష్ట్ర కార్యదర్శి గాడిపర్తి శ్రీను, ఐ జే యూ సభ్యులు వెంకటప్పయ్య, జిల్లా కోశాధికారి మాగులూరి రాంబాబు, జిల్లా సెక్రటరీ మాచర్ల నియోజకవర్గ కమిటీ వారు కోరుతున్నారు.

ESTD - 1957

# నేడు ఒంటిమిట్టమండలాని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాక



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ ఆగస్టు 5:**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఒంటిమిట్ట మండలానికి రానున్నట్లు ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఒక ప్రకటనలోతెలిపారు

జెడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంటిమిట్ట మండల పరిధిలోని పెన్న పేరూరు గ్రామములో మంగళవారం ఉదయం 11 గంటలకు రాజంపేట పార్లమెంటు ఇంచార్జి చమ్మర్థి జగన్ మోహన్ రాజు,టిడిపి పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి గెలుపు కోసం ఇంటింటి ప్రచార కార్యక్రమం, సమావేశం చేపట్టనున్నారు. మండల పరిధిలోని టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు 22 న సామూహిక వరలక్ష్మి వ్రతాలు.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 5**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆఖరి శ్రావణ శుక్రవారంనాడు ఈనెల 22న సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహిస్తామని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు ఈ వేడుక ఆలయ తూర్పు రాజగోపాలం ప్రాంతంలోని అనివేటి మండపంలో ఉదయం గంటల9: 30 నిమిషాలకు నుంచి జరుగుతుందని ఇందులో పాల్గొనే మహిళా భక్తులకు దేవస్థానం ఉచితంగా పూజా సామాగ్రిని అందజేస్తామని తెలిపారు . పూజ చేయించుకునే వారు దేవస్థానం పాదుకా మండపం దగ్గర ముందుగా పేర్లను నమోదు చేయించుకోవలెను.

# రాజు వేగేశ్న ఆనందరాజు కీ సంతాపం తెలిపిన విర్డ్ హాస్పిటల్ బోర్డ్ మెంబర్స్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 5**
**ద్వారకా తిరుమల మండల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల రాజు వేగేశ్న ఫౌండేషన్ సంచాలకులు డైరెక్టర్ ఆనందరాజు ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు ఆనంద్‌రాజుచేసినసేవలులో ఇది ఒకటి ద్వారకాతిరుమల విర్డ్‌హాస్పిటల్‌లో బోర్డు మీటింగ్ నందు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎస్. వి సుధాకర్ రావు మరియు బోర్డు మెంబర్స్ అందరూ కలిసి ఆనంద్ రాజు చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎం .ఎం. గుప్తా ,ఎస్ వి ఎన్ నివృత్ రావు,వంశి,ఐవిసుధాకర్‌రావు,వెంపరాలనారాయణమూర్తి



, డాక్టర్ భవ్య చందు, ఆలయ ఈవో ఎన్ .వి .ఎస్ .ఎన్ మూర్తి.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 5**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ప్రముఖపుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విజయవాడ వాస్తవ్యులు మాలం పాటి రామ కృష్ణయ్య1,00,116/- రూపాయలు శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా సోమవారం నాడు శ్రీ స్వామివారి దేవస్థానం ఏఈఓ నటరాజు కి అందజేశారు.

అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేకపూజలుజరిపారుతీర్థప్రసాదంతోపాటుఆశీర్వచనం అందించారు.

# శ్రీ వెంకటేశ్వర దేవస్థానం స్కూల్ కి యూనిఫామ్ మరియు టెక్ట్స్ బుక్స్ దాతలు.

**జనసముద్రంలో న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 5**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నడుపుతున్న ఎస్ .వి. డి. ఓ హై స్కూల్ నకు 6 వ తరగతి నుండినుంచి 10వ తరగతి విద్యార్థులకు హైదరాబాద్ వాస్తవ్యులు కందాడై శ్రీనివాస చారి యూనిఫామ్ బ్యాగులు బెల్టులు 285 మంది కి సరిపడా 5,44,000/- రూపాయలు విరాళముగా ఇచ్చారు .అలాగే మరొక దాత ఉండ్రాజవరం వాస్తవ్యులు మల్లెన శేషగిరిరావు 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ నిమిత్తం285 మందికి సరిపడా 1,65,118/-రూపాయలు విరాళముగా శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి అందజేసి వారి ద్వారా స్కూల్ కి విద్యార్థులకి యూనిఫామ్, బ్యాగ్, బెల్టు, టెక్స్ట్ బుక్స్ అందజేశారు. విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో





ఈవో మూర్తి, సూపర్నెంట్ కిషోర్, స్కూల్ హెడ్ మాస్టర్ , ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతరసిబ్బంది, దేవస్థానం ఎడ్యుకేషన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శోభయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల రాంబాబు.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05.**

సోమవారం నాడు శోభయాత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ తో కలిసి పాల్గొన్న పల్నాడు జిల్లా ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రాంబాబు, ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# ప్రగడవరం శ్రీదేవి అంకమ్మ తల్లి దేవాలయంలో చోరీ

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 5**

ప్రకాష్ నగర్ దగ్గర శ్రీ దేవి అంకమ్మ తల్లి దేవాలయంలో ది:04/08/2025 అనగా తెల్లవారుజామున టైమ్:4:15 నిమిషాలకు గజదొంగలు వచ్చి ఆ గుడి తాళాలు పగలగొట్టి లోపలకి వచ్చే సమయంలో పక్కన ఉన్న స్థానికులు చూసి ఆ దేవాలయానికి వచ్చేసరికి వారు పారిపోయారు. గత వారం క్రితం ప్రగడవారంలోనే సాయిబాబా దేవాలయం రామాలయం ఆంజనేయ స్వామి ఈ 4 దేవాలయాల్లో దొంగలు వచ్చారు కావున ఆ దొంగల్ని అదుపులోకి తీసుకోవాల్సిందిగా చింతలపూడి పోలీస్ వారుని కోరుచున్నాము



# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.**
**- జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్**

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఆగష్టు 05 :-**

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,ఇంఛార్జ్ డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య,డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు





తప్పని సరిగా పరిష్క రించాలన్నారు.పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్క రించాలన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం,రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు,పెన్షన్ ల మంజూరు తదితరఅంశాలతోకూడినవినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

(1) కదిరి మండలం మూర్తి పల్లె కు చెందిన బి.శ్రీనివాసులు నాయక్ మాకు చెందవలసిన భూమి మాకు వచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలనికోరియున్నారు.

(2)బుక్కపట్నంమండలం, గసికావారిపల్లి గ్రామానికి చెందిన ఇల్లూరి మల్లమ్మ తన పొలం లోకి వెళ్లుటకు రాస్తా సమస్యను పరిష్కరించాలని అభ్యర్తించారు.

(3)సోమందేపల్లి మండలం, కొలిమిపల్లి గ్రామానికి చెందిన జి.చిన్న కృష్ణ తన అధీనంలో ఉన్న భూమి 22-ఏ లిస్ట్ నుండి తొలగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలోపుట్టపర్తి-85,పెనుకొండ-79, ధర్మవరం-72,మరియుకదిరి-33,వినతులు మొత్తం 269 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలోవివిధశాఖల అధికారులు,అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన ప్రిన్సిపల్.




**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 05.**

దీక్షారంభ కార్యక్రమంలో నూతనంగా ప్రవేశం పొందిన డిగ్రీ మెదటి సంవత్సర విద్యార్థులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ నయీమ్ భాను మాట్లాడుతూ ఈ కళాశాల లో ప్రవేశించడం గొప్ప అవకాశంగా భావించి , ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అందుకు ఈ ప్రథమ సంవత్సరము మొదటి మెట్టు అని,గురుకులంలోనివిద్యార్థులకుబ్రహ్మచర్యాశ్రమము ని తెలియజేశారు.

కళాశాలలో గత 23 సంవత్సరాలుగా ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేస్తున్న డాక్టర్ బాష మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల వివరాలను వారు ఈ కళాశాల కు సహకరించే విధానాన్ని స్ఫూర్తి వంతంగా, విద్యార్థులకు ప్రేరణదాయకంగా వివరించారు.

అసిస్టెంట్ ప్రిన్సిపల్ విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో అందుబాటులో ఉన్న విశేషమైన వనరులను వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో ఉంటూ. కళాశాల కు మంచి పేరు తీసుకురావాలని తగిన సూచనలు అందించారు.

డిప్యూటీ వార్డెన్ సతీష్ మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణానికి, ఉత్తమ విద్యార్థిగా ఎదగడానికి ఈ కళాశాల మంచి వేదిక అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

సీనియర్ అధ్యాపకులు కిరణ్కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థుల వివరాలను తెలియజేసి, కళాశాల గొప్పతనాన్ని సౌకర్యాలను గురించి , 3 సంవత్సరాల సమయం విలువైనదని, వారి చిరుగానంతో విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ ,చక్కని సందేశాన్ని అందించారు.

ఈసందర్భంలోలోకోపేరెంట్స్ గా ఉన్న అధ్యాపకులు విద్యార్థులకు విధి విధానాలను తెలియజేశారు.

సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆత్మీయ సందేశం అందించారు.

ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తి దాయకంగా సాగింది.

ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మార్గదర్శిగా ఇనుగంటి సుదీర్ బాబు కుటుంబం, బంగారు కుటుంబాలు గా బంటు సుధాకర్ మరియు బంటు రమేష్ కుటుంబాలు,

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 5**

రెండు కుటుంబాలను ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమక్షంలో దత్తత తీసుకుంటున్నా ఇనుగంటి .దినేష్ చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ప్రేరణతో ప్రోత్సాహంతో

లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామానికి చెందిన ఇనుగంటి సుధీర్ బాబు మరియు వారి కుటుంబ సభ్యులు(మార్గదర్శిలు)నలుగురు మరో ఎనిమిది బంగారు కుటుంబాలను ఒక్కొక్కరు రెండు కుటుంబాలుచొప్పునదత్తతతీసుకొని మార్గదర్శకులు గా నిలిచారు



తొలుత రెండు కుటుంబాల ( బంటు సుధాకర్ మరియు బంటు రమేష్ , బంగారు కుటుంబాలు. )వారికి ధర్మాజీగూడెంలో ఒక రెస్టారెంట్ ఏర్పాటు ఏర్పాటు చేయించడం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మార్గదర్శిలు పేర్కొన్నారు

చింతలపూడి నియోజకవర్గంలోని తొలిసారిగా మేము మార్గదర్శకులుగా పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామంటూ వీరు తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు

శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ స్ఫూ ర్తి ప్రోత్సాహంతోనే తాము ఈ కార్యక్రమం చేపట్టినట్లు సుధీర్ బాబు.

# అల్లునూర్ సిఓఇ గురుకులంను సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**- త్వరలో అన్ని గురుకులాలకు స్టీల్ పాత్రలు పంపిణీ చేస్తాం**
**- విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి, గురుకుల కార్యదర్శి**

**కరీంనగర్(జనసముద్రం న్యూస్)ఆగస్టు 5 :**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సిఓఇ అల్గునూరు ను సందర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, తనతో పాటు సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ లు ఉన్నారు. మంత్రి ఉదయం విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం మరింత మెరుగైన విద్యా మౌలిక సదుపాయాలు ఇతర సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాల మరియు కళాశాలల్లో స్టీల్






పాత్రల్లోభోజనం వడ్డించాలనే నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. దాని అమలులో భాగంగా సోమవారం రోజున అలుగునూర్ లో స్టీల్ పాత్రలను పంపిణి చేశారు. బోధన ప్రమాణాలు, విద్యార్థుల ఆరోగ్యం, భోజన నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలపై తగు సూచనలు చేశారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాల కళాశాలలకు కూడా స్టీల్ పాత్రలు పంపిణి పూర్తి చేస్తామని తెలిపారు. అదే విధంగా, విద్యా ప్రమాణాలు, పోషకాహారం విషయంలో ఎటువంటి రాజీపడమని, సిఓఈ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేలా ఆధునిక సౌకర్యాలు, నూతన బోధన పద్ధతులు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భీమయ్య, జోనల్ అధికారి ప్రత్యూష, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, భోధన, బోధనేత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# రోగులకు అందుబాటులో లేని వైద్య అధికారి



**-తీవ్ర ఇబ్బందుల్లో రోగులు.**
**-వైద్యం చికిత్సలు కై డాక్టర్ కోసం రోగులు పడిగాపులు.**
**-ఆకార్యాలయంలో అధికారి కుర్చీ కాళీ.**

**కుందుర్పి, ఆగస్టు,5, జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోగులకు అందుబాటులోవైద్యాదికారి లేరు. తద్వారా వైద్య అధికారులు అందు బాటులో లేకపోవడంతో, రోగులు చికిత్స నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారు వైద్యులు కోసం పడిగాపులు కాసినారు.కాగా గంటలు తరబడి రాకపోగా ఇక చేసేది ఏమీ లేక తెల్ల ముఖం జాకేసుకుని వెన్ను తిరిగారు.వెనక్కి సోమవారంఆరోగ్యకేంద్రంలోఇక్కడవిధులునిర్వహిస్తున్న ప్రభుత్వవైద్యురాలు తరుణ్ సాయి విధులకు గైహాజరయ్యారు.
అయితే ఆ కార్యాలయం వైద్యాధికారి కూర్చి ఖాళీగా ప్రజలకు దర్శనమిచ్చింది. ప్రవైట్ వైద్యం చేయించుకోవడాని తమ వద్ద పైసలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కానీ ప్రభుత్వం వైద్య చికిత్స కోసం ప్రభుత్వం వైద్యశాలకు రాగ రోగులు వైద్య అధికారులు లేక పొగా తీవ్ర అసంతృప్తి చెందారు.ప్రభుత్వవైద్యశాలలోఅధికారిలేకపోవడంతో పౌరులు వైద్యాధికారి కార్యాలయంలో కుర్చీని చరవాణిలో బంధించి పాత్రికేయులకు వాట్సాప్ లో చేరి వేసారు. సోమవారం రోజు గ్రీవెన్స్ డే కాగా ఆస్పత్రిలో అధికారులు లేకపోతే ఎలా అని గోవింద తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పైన సంబంధించిన విషయాలను డాక్టర్ ను చరవాణిలో వివరణ కోరగా. తాను ఇటీవలే బదలీపైన కుందుర్పిప్రాథమికఆరోగ్యకేంద్రానికిపదవిబాధ్యతలు స్వీకరించనని తెలిపారు.
ఫలితంగా తన సర్వీస్‌రిజిస్టర్‌కోసంజిల్లావైద్యాధికారి కార్యాలయానికి వెళ్లాలని సమదానం చెప్పారు.
ఇప్పటికైనావైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య చికిత్సలు అందించేలా మి సేవలు చేరవేయాలని కోరుతున్నారు.

# జనసేన అభ్యర్థి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరణ,,,

**- రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి ఆదేశాలతో నామినేషన్ వెనక్కి,,,**
**- పోత్తు ధర్మం పాటించిన రాటాల రామయ్య,,**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఆగస్టు 5**
రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట మండలం ఉప ఎన్నిక జడ్పీటీసీ జనసేన అభ్యర్థిగా రాటాల రామయ్య నామినేషన్ వేయగా, జనసేన పార్టీ అదేసాల మేరకు కూటమి ప్రభుత్వం టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీల పొత్తు ధర్మంతో కలిసి పోటీ చేస్తుండడంతో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో



రాటాల రామయ్య సోమవారం నామినేషన్ పత్రాన్ని వెనక్కి తీసుకోవడం జరిగినది.

ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి పోటీ చేస్తున్నారని, ఒత్తు ధర్మాన్ని పాటించి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కూటమి తరపున అన్ని పార్టీలు కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలని, అందరం కలిసి పని చేస్తే గెలుపు సులువు అవుతుందని ఆయన తెలియజేశారు. నామినేషన్ ఉపసంహరించుకున్న ప్రతి ఒక్కరూ తమసంపూర్ణ మద్దతు టిడిపి అభ్యర్థికి అందించాలని ఆయన కోరారు.

# నూతనంగా ఎం ఆర్ పి ఎస్ కమిటీని ఏర్పాటు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఆగస్టు 5 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి .**
ద్వారకాతిరుమల మండలం ఎం నాగులపల్లి గ్రామంలో నూతనంగా ఎం ఆర్ పి ఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఆ యొక్క కమిటీ కి అధ్యక్షులుగా చవటపల్లి రాంబాబు ,వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లేటి కాశీ ప్రసాద్ ,అధికార ప్రతినిధిగా చాట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గా కోలుకులూరి రాజేంద్ర ,కోశాధికారిగా అయినపర్తి చంటి బాబు ,ఉపాధ్యక్షులుగా చిలకా వెంకట్రావు ,మద్దాల శివరామకృష్ణ యాంట పాటి ఏసు కార్యదర్శులు కొక్కిరిపాటి దుర్గారావు యంద్రపాటి రవికుమార్ ప్రచార కార్యదర్శిగా చవటపల్లి కిషోర్ సభ్యులుగా భీమడోలుబాలకృష్ణనుండి దుర్గాప్రసాద్ యంద్రపాటి రామకృష్ణ ,అయినపర్తి శ్రీకాంత్, జెర్రిపోతుల శ్రీను వారిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ సర్క్యులర్ కి అనుగుణంగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కమిటీనిరాష్ట్రజిల్లా మండల ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో కమిటీని ఆహ్వానించి ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు కాశి కృష్ణా మాదిగ, తనగల శేఖర్ మాదిగ ,జిల్లా నాయకులు కొత్తపల్లి చంద్రమౌళి , మండల బిజెపి అధ్యక్షులు చిలక వీరస్వామి మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులుపాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేశారు.




# శ్రీవారి సన్నిధిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 5**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి .**
ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి శివ నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు
ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు.
అనంతరం మండల అధ్యక్షులు చిలక వీరస్వామి వారి ఆధ్వర్యంలో దేవినేని వారి గూడెం ద్వారకాతిరుమల గ్రామాలలో బూత్ కమిటీల నియామకం గురించి పర్యటించారు . దేవినేని వారి గూడెం లో పలువురికి శివ నాగరాజు వారి చేతుల మీదగా కమ్మ వెంకటేశ్వరరావు కోడూరి సూర్యచంద్ర శేఖర్ మోర్ల రాజారావు పాకలపాటి సత్యవతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి పరిపాలన అద్భుతంగా





కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజు, మెట్టపల్లి మాణిక్యాలరావు ,మిడత నాగు ,మల్లవరపు సూర్య ,కోరం లక్ష్మీనారాయణ ,పాకలపాటి వెంకటేశ్వరరావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృదేహం లభ్యం



**జనసముద్రం న్యూస్,ఆగస్ట్ 5**
**చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట పట్టణ శివారులో గుర్తుతెలియని యువకుడు మృతి చెందాడని ఎస్ఐ నారాయణ గౌడ్ సోమవారం తెలిపారు. పట్టణ శివారులో జీకే వైర్ పరిశ్రమ వద్ద ఉన్న నాగ సిద్ధప్ప బీడు పొలంలో గుర్తు తెలియనియువకుడిమృతుదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలనికి వెళ్లి మృతుదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందని, అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. మృతుడిని గుర్తిస్తే చిన్నశంకరంపేట పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.

# తుంబకుప్పంలో వైభవంగా మహాభారతయజ్ఞం ప్రారంభం

**బంగారుపాళ్యం ఆగస్టు 5**
చిత్తూరుజిల్లాపూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో సోమవారం ఉదయం మహాభారత యజ్ఞం వైభవంగా ప్రారంభం అయినది.
ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా జమీందారీ వారసులు ఆర్.ఎన్.జ్యోతినాథ్,ఆర్.ఎన్. నాగేంద్రబాబు ఆర్ ఎల్ మురళీమోహన్ లు వ్యవహరించారు.
సోమవారంఉదయంవీరి స్వగృహం నుండి మేళతాళాలతో ఊరేగింపుగా ధర్మరాజు సమేత ద్రౌపది అమ్మవార్లకు పట్టు వస్త్రాలను తీసుకువచ్చి సమర్పించారు.
అనంతరంగణపతిపూజ,నవగ్రహ పూజ, హెూమాధులను నిర్వహించిమహాభారతయజ్ఞకార్యక్రమాన్నిప్రారంభించారు . అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



ఈకార్యక్రమంలోమహాభారతయజ్ఞధర్మకర్తఅరుణామలరెడ్డి , హేమచంద్రారెడ్డి,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మధుబాబు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.రవితేజ,ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కోరుట్ల కోట బురుజులు వాటి స్థలాలను ప్రభుత్వ అధీనంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు.

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్.



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )**
చారిత్రాత్మక కట్టడాలైన కోరుట్ల కోట బురుజులు కోనేరును కాపాడాలని మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల స్థలంలో చాళుక్య రాజులతో కలిపి వెయ్యి సంవత్సరాల చరిత్రతో విరసిల్లిన కోట బురుజుల స్థలాలు ఈరోజు అన్యాక్రాంతం అవుతు అక్రమ దారుల కబంధహస్తల్లో చిక్కుకున్నాయని వాటిని రక్షించి ప్రభుత్వ అధీనంలోకి తేవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకుల తో కలిసి ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పిర్యాదు చేశారు.
సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కోరుట్ల కోట బురుజుల కోనేరు వాటి స్థలాల రక్షణ కై 2006 నుండి ఇప్పటి వరకు అఖిలపక్ష, ప్రజాసంఘాల ఉద్యమాల సమాచారాన్ని నాయకులతో కలిసి పేట భాస్కర్ కలెక్టర్ కు వివరించారు. కోట బురుజులకు సంబంధించిన పాత జివోలను రద్దుచేసి ఈమద్యనే పదిహేను మీటర్ల పరిధికి కుదించడం వల్ల కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని అన్యాయం జరగడమే కాకుండా చారిత్రక కట్టడాలను భూస్థాపితం చేసేలా వుందని ఇకనైనా వాటిని కాపాడే ప్రయత్నం చేయాలని అ స్థలాల్లో కూరగాయల మార్కెట్, అహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు, దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష, ప్రజాసంఘాల కమిటీ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు చింత భూమేశ్వర్, ఎ డి మౌలానా,భూపెల్లి నాగేష్ , సుతారి రాములు, కుంచెం శంకర్,ఎన్ గంగాధర్, టి రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఖాళీగా ఉన్న ప్లాట్లు ఇలా ఉంటే వ్యాధులు వ్యాపించవ



**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మెట్ పల్లి,ఆగస్ట్ 5**

మెట్ పల్లి పట్టణంలోని వెంకట్ రావు పేటలో ప్రజలు నివాసం ఉంటున్న ఏరియాలో ఖాళీగా ఉన్న ప్లాట్లు చెత్త,చెదారం పిచ్చి మొక్కలతో నిండిపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడే ఆస్కారం ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.11 వ వార్డు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉన్నప్పటికీ పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీలను ఖాళీగా ఉన్న ప్లాట్లను శుభ్రపరిచి సంబంధిత కాళి స్థలాల ఓనర్ లకు నోటీసులు పంపి దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ఉమెన్స్ లీడర్షిప్ నేషనల్ అవార్డు-2025కు మ్యాకల సాయి ఈశ్వరి ఎంపిక




**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్**
**మెట్పల్లి ఆగస్టు 5 కోరుట్ల పట్టణానికి చెందిన**

తెలంగాణఅంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు మ్యాకల సాయి ఈశ్వరి ఉమెన్స్ లీడర్షిప్ నేషనల్ అవార్డు - 2025 కు ఎంపికయ్యారు. ఈ విషయన్ని జాతీయ అవార్డు సెలెక్షన్ కమిటీ అధికారికంగా ప్రకటించింది.

అవార్డు కమిటీ నేషనల్ చైర్మన్ బి .ఎస్ .ఏ. జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో ఆమెకు అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాభివృద్ధి కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతీ ఏటా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులు అందజేస్తోందని చెప్పారు.

ఈ ఏడాది సెప్టెంబర్ 5న తిరుపతిలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 18వ జాతీయ సదస్సులో ఈ అవార్డునుప్రదానం చేయనున్నారు.

దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి సుమారు ఆరువందల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నారు.

అవార్డు లెటర్ అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, సెలెక్షన్ కమిటీ సభ్యులు మానే వెంకటేశం, కమ్మంట్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం.

### – టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్





**కోరుట్ల నియోజకవర్గం,(ఆగస్టు 5)(జనసముద్రం న్యూస్ ):**

మెట్‌పల్లి పట్టణంలోని జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీ యు డబ్ల్యూజే (ఐజెయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ అన్నారు.సోమవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ మెట్ పల్లి కార్యవర్గ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా యూనియన్ లో ఉన్న అందరి జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టి యు డబ్ల్యూ జే (ఐజెయు) యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, మహమ్మద్ అఫ్రోజ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, సమీ, రాజశేఖర్ , అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం




**జనసముద్రం న్యూస్ భీమారం ఆగస్టు 5:**

రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భీమారం ఎస్సై కె. శ్వేత అన్నారు, సోమవారం రోజున భీమారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని , ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజలకు సేవ చేయడానికి అని అన్నారు,

ఈ కార్యక్రమంలో భీమారం ఎంపీ ఓ సతీష్ రెడ్డి, మండల విద్యాధికారి గోపాల్ రావు, ఫారెస్ట్ అధికారి జి. సుధాకర్, ఐకెపి ఏపీవోగడ్డం శ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## హేరే కార్ శ్రీను కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు .



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి ఎంపీ చాముల కిరణ్ కుమార్ రెడ్డి గారి ముఖ్య అనుచరుడు హేరే కార్ శ్రీను గారి జన్మదిన సందర్భంగా ఈరోజు వివేరా హోటల్ లో హేరే కార్ శ్రీను గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి హేరే కార్ శ్రీను గారి జన్మదిన సందర్భంగా ఆలేరు ఎమ్మెల్య ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాముఅని అన్నారు.

ఈ సందర్భంగా హీరా కార్ శీను మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా భువనగిరిలోని వివేరా హోటల్ లో నాకు ఆశీర్వాదాలు అందించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ గారికి ,వాకిటి శ్రీహరి గారికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ గారు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ యాదగిరిగుట్ట మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-XI విజయవంతం

### కమీషనరేట్ పరిదిలోనీ 193 బాల కార్మికులకు విముక్తి..18 కేసులు నమోదు




**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ ఆగస్టు 05**

బాలకార్మికవ్యవస్థనునిర్మూలించడానికిసంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితేఅలాంటివారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా చిల్డ్రన్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-XI కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., ఒక ప్రకటనలో తెలిపారు.

రామగుండము కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జూలై 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో (193) మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-52, బాలికలు-19 మొత్తం మంది-71, మరియు 06 కేసులు నమోదు చేసి 08 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-84, బాలికలు-38, మొత్తం మంది-122 మంది మరియు 12 కేసులు నమోదు చేసి 13 మంది బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ.

### ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యల ప్రకాష్.



**జనసముద్రం న్యూస్ 5 ఆగస్టు ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం లోని దామెర గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ దామెర గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ (గంప) ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది మొదటగాశివాజీ విగ్రహం నుండి గ్రామపంచాయతీ చౌరస్తా వరకు డీజే సౌండ్ లతో కళాకారులతో ర్యాలీ చేస్తూ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చేప్యల ప్రకాష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమ కమిటీ దయాకర్లు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ తరతరాలుగా యుగయుగాలుగా ఈ దేశంలో అగ్ర వర్గాలను ఆధిపత్య పెత్తందారి వ్యవస్థ వెనకకి నటి వేయబడిన రోజుల నుండి, అంటరానితనాన్ని స్వయంగా అనుభవించి దాని నిర్మూలనక్కె పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాయి సాబ్ అంబేద్కర్ అని కొనియాడారు, ప్రపంచ చరిత్రలోనే భారతదేశ రాజ్యాంగం గొప్ప రాజ్యాంగంగా అభివర్ణించారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగింది.నాటినుండి నేటి వరకు భారత రాజ్యాంగంలోపొందుపరిచిన అన్ని విధాలైనటువంటి చట్టాలు ఉన్నప్పటికీ కూడా ఇంకా నిమ్న వర్గాల జాతులపై వివక్ష ఉందని ఆవేశాన్ని వ్యక్తం చేశారు. అంబేద్కర్ గారి ఫలాలను అనుభవించి ఉన్నతమైన స్థాయిలో ఉన్నవారు, అంబేద్కర్ గారి యొక్క సిద్ధాంతాన్ని మరిచిపోయి ఉంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజకీయంగా ఉన్నత స్థానాలు అధిరోహించిన వారు కూడా అంబేద్కర్ గారి జయంతి వర్ధంతి కార్యక్రమాలకు రలేకపోతున్నారని వాపోయారు. దామెర గ్రామంలో ఇంత పెద్ద కార్యక్రమం జరిపి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పరచినందుకు అంబేద్కర్ సంఘ సభ్యులను అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ ను అభినందించారు ప్రతి ఒక్క పౌరుడు తప్పకుండా మహాజనులకార్యక్రమానికి హాజరై విజయవంతంగా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, రాష్ట్ర కార్యదర్శులు తొందర ఎల్లన్న బోజన్ కండె సుధాకర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్రె మహేందర్, జిల్లా కోకన్వీనర్ సాతూరి రాజమౌళి, జిల్లా మాజీ అధ్యక్షులు సాతురి చంద్రమౌళి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మేక రమేష్, గ్రామ శాఖ ఉప అధ్యక్షులు కడారి జయపాల్, పోడేటి రమేష్,, సాతూరి వెంకన్న సీనియర్ దళిత సంఘాల నాయకులు, స్థానిక సర్పంచ్ రవీందర్ రెడ్డి, గొర్రె ఆదం అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### 5 వ తేదీన మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ ఆగస్టు 5**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్య లు వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బలాస్టి రమేష్ మరియు పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు కావస్తున్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నదని ఈ నిర్లక్ష్యధోరణిని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులంత పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు రాష్ట్ర ప్రభుత్వం డీఈవోల స్థానంలో జిల్లా కలెక్టర్లకు ఇన్చార్జివ్వడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓపోస్టులనుమంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేసి, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, హైకోర్ట్ తీర్పు ను అనుసరించి 2003 డి.ఎస్. సి. ఉపాధ్యాయులకు పాతపెన్షన్ ను వర్తింపజేయాలి సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేయాలి వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికతఆధారంగాసొంతజిల్లాలకు తీసుకురావాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్‌స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని అన్నారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనికోరారు

## మంద కృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి : రవి మాదిగ.

### - ఈ నెల 10న దివ్యాంగుల గర్జన విజయవంతానికి పిలుపు.



**జనసముద్రం న్యూస్, పినపాక, జులై 5.**

దివ్యాంగుల సమస్యలపై ఆగస్టు 10న పినపాక మండలంలో నిర్వహించే మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి ములకపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు.

సోమవారం పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు పెన్షన్ పెంచుతామన్న హామీ అమలు చేయకుండా మోసం చేశారని,ఎన్నికలమేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి, 20 నెలలు గడిచినా పెన్షన్ పెంచలేదన్నారు. దీంతో దివ్యాంగులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసిన డబ్బులు దివ్యాంగులకు సంబంధించినవేనని అన్నారు. పేద వర్గాల డబ్బులు దోచి భూమి ఉన్న వర్గాలకు రేవంత్ రెడ్డి దోచిపెట్టాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈనెల 10న మందకృష్ణ మాదిగ ఈ సమావేశానికి వస్తున్నారని వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు నేరుగా ఆయనకు సమస్యలు తెలియజేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈసంపల్లి కృష్ణ మాదిగ, వల్లపోగు వెంకటేశ్వర్లు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, ఉషి కలల కొండయ్య , ప్రభాకర్ మాదిగ, సోంపల్లి తిరుపతి మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కల్తీ లక్ష్మణ్, ఎక్కండి కొండారెడ్డి, తోలెం వలావతి, పాయం కృష్ణ, వీర్రాజు, రవి మాదిగ, లాలయ్య, బొమ్మల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం అభివృద్ధి నా లక్ష్యం, కుమ్మరులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి. కుమ్మరుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం

## దరిపల్లి ప్రవీణ్ కుమార్ శాలివాహన కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా::**

అడ్డ గూడూరు : కుమ్మరి సంఘం అడ్డగోడూరు మండలఅడహాక్‌కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి సంఘం అభివృద్ధి నా లక్ష్యం, కుమ్మరులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని, కుమ్మరుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం అవుతుందని, కుమ్మరులు రాజకీయాల్లోకి రావాలని, మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే గానీ , ఒక్క ఎంపీ గాని లేరని మన శాలివాహన కుమ్మర్లు ముందుకు రావాలని చట్టసభల్లో మన వాణి వినిపించాలని మన హక్కుల సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈరోజు అడ్డ గూడూరు మండల పరిధిలోని చెవుల రామారం గ్రామంలో నిమ్మరగొటి జోజి గారి ఇంటి వద్ద మండల కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు తాడూరి ఆంజనేయులు డీసీఎం, చిన్నగారి బలరాం, చిన్నగారి కృష్ణ, గుమ్మిడేల్లి భాస్కర్ సమక్షంలో కన్వీనర్ గా కొత్తపల్లి కృష్ణ మరియు కో కన్వీనర్ గా మిడిదొడ్డి ప్రవీణ్ తో పాటు సభ్యులుగా పాల బిందెల శివయ్య నిమ్మనికోటి ఉప్పలయ్య బజ్జిగం నరసయ్య మడిపడిగా భద్రయ్య పాలవెందల వెంకన్న, కోటమర్తి జలంధర్, ఏనుగు తన నాగరాజు లను అన్ని గ్రామాల కుమ్మర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడ్డగూడూరు అడహక్ కమిటీ కన్వీనర్ కొత్తపల్లి కృష్ణయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సంఘాన్ని బలోపేతం చేస్తానికి నా వంతు కృషి తప్పకుండా చేస్తానని అన్నారు.

ఈ కమిటీకి హాజరైనవారిలో ఆత్మకూరు మండల కన్వీనర్ కొత్తపల్లి గోవర్ధన్, మోత్కూరు మండల కన్వీనర్ మారుపాక బిక్షపతి, మరియు రామన్నపేట మండల కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు, నిమ్మనగోటి జోగయ్య, బెజగం వెంకన్న, బెజగం అంజయ్య, కోటమర్తి విజయ్, చాతరాసి వీరస్వామి

ఈ సమావేశానికి అడ్డ గూడూరు మండల పరిధిలోని గ్రామాల కుమ్మర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటి పైకప్పు పై ప్రమాదకరం గా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలి

### జన్నారం విద్యుత్ కేంద్రంలో ఏఈ కి సిపిఎం కాలనీ సభ్యుల సమక్షంలో వినతి







**ఖానాపూర్ నియోజకవర్గం**
**జన సముద్రం న్యూస్ ఆగస్టు 05**

ఖానాపూర్ నియోజకవర్గం లోని పొనకల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనకాల గల సుందరయ్య నగర్ కాలనీ లో ఫైర్ స్టేషన్ వెనుక గల విద్యుత్ సర్వీస్ నెంబర్. 3513.. 5731.. 5044.. గలవాటికివిద్యుత్‌తీగలు ఇండ్ల పై నుంచి వేలాడుతూ ప్రమాదకరంగాఉన్నాయి.

వాటిని ఎలాంటి ప్రమాదం జరగకముందే తీసి వేరే ప్రదేశాలలోఅమర్చాలని విద్యుత్ శాఖ అధికారులకు. ఇంతకుముందు అనేక వినతి పత్రాలు ఇచ్చి ఉన్నా, ఇంటి రేకులపై ఉన్న విద్యుత్ కేబుల్ వైర్లను వెంటనే తొలగించి. రోడ్ సైడ్ కు వైర్లు బిగించాలని. సోమవారం రోజున. సిపిఎం మండల కమిటీ వ్యవసాయ కార్మిక సంఘం. మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ కాలనీ ప్రజలతో. విద్యుత్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి విద్యుత్ అధికారులకు. వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సిపిఎం మండల కార్యదర్శి కనికారపు అశోక్ మాట్లాడుతూ. ఈ విద్యుత్ కేబుల్ వైర్లు ఇండ్లపై ఉన్న ఇనుప రేకులకు తగిలి. కరెంట్ షాక్ లకు గురవుతున్నారని. దీనిని వెంటనే తొలగించి. రోడ్డు సైడ్ కు విద్యుత్ కేబుల్ వైర్లు అమర్చాలని. జన్నారం మండల విద్యుత్ శాఖ ఏ. ఈ. కి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ శాఖ ఏ.ఈ. మాట్లాడుతూ. ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో. కూకటి కారు బుచ్చయ్య. సిపిఎం నాయకులు కనికరపు అశోక్ ,దాసడ్ల రాజన్న. మండల కమిటీ నాయకులు. మగ్గిడి జయ. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మిర్యాల విజయ. జంగా తిరుపతి. శనిగారపు వెంకటేష్. శారద. ఓడిపెల్లి యశోద. బొమ్మిడి సత్తవ్వ. జంగా వెంకవ్వ. సుంకరి మల్లేశ్వరి. బొమ్మిడి లక్ష్మి. జాడి లక్ష్మి. వేముల కుమార్. బొమ్మిడి గంగపుష్పల. పాట్ కుట్ మంజుల. శిరీష. జంగ లావణ్య. మమత. అనిత. మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యం – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య







**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

కాంగ్రెస్ పార్టీతోనే బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.


42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ మూడు రోజులు పాటు చలో ఢిల్లీ కార్యక్రమం రూపొందించి ఈ రోజు ప్రత్యేక రైలులో కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీ వెలుతున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌మంత్రులుపొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కలిసి ప్రత్యేక రైలులో వచ్చి ఆలేరులో దిగారు...

ఈ సందర్భంగా పిసిసి ప్రెసిడెంట్ ను,మంత్రులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శాలువలతో సన్మానించారు

అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారితోకలిసిమీడియా సమావేశంలో నిర్వహించారు.

## ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవల విస్తరణ

**- సత్యకుమార్ యాదవ్ దూరదృష్టితో ఆరోగ్య రంగం దూసుకెళ్తోంది.**
**- అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు ఉచిత సేవలు.హరీష్ బాబు.**





**ధర్మవరం,జన సముద్రం న్యూస్,ఆగస్టు 05 :**

ధర్మవరం పోతుకుంట రోడ్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించామని తెలిపారు.

సోమవారం హరీష్ బాబు ఆసుపత్రికి ప్రత్యేకంగా పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది.ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలుపూర్తిగాఉచితంగాఅందుబాటులో ఉన్నాయి, అన్నారు.రాష్ట్రప్రభుత్వంఆరోగ్యరంగాన్నిప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని హరీష్ బాబు పేర్కొన్నారు.ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి,కిడ్నీరోగులకుపెద్దఊరటలభిస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరిస్తూ,సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మరియు మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన స్మశాన వాటికలను పరిరక్షించాలి



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

ముదిరాజ్ కులస్థులకు (ముదిరాజ్ సంఘం ) చెందిన స్మశాన వాటికను 1064 సర్వేనెంబర్ కలిగిన భూమిని అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా బహుజన స్మశాన వాటికల పరిరక్షణ కమిటీ యాదాద్రి భువనగిరి

**జిల్లాకమిటీఅధ్యక్షులు పెంట నర్సింహ్మ ముదిరాజ్ మాట్లాడుతూ** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి ఎదురుగా ఉన్న మా ముదిరాజ్ కులస్థుల సమాధులను కొంతమంది గుర్తు తెలియని దుండగులు భూమిని చదును చేస్తున్నారు ,ఇట్టి భూమిలో సుమారు 60 కి పైగా సమాధులు తీసివేశారు అని వీరిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు గారు,మాజీ కౌన్సిలర్ ఎనబోయిన జహంగీర్, సాధు విజయ్, గొర్రెంకల శివశంకర్, ఇట్టబోయిన గోపాల్, ఉడత భాస్కర్, దుగ్యల రవి,షాగంటి నర్సింహా, గడిల ప్రభాకర్,గుర్రాల మల్లేష్, పెంట నితీష్, తుమ్మల నగేష్,పెంటబోయిన నాగరాజు, బాలరాజు,కొల్పుల హరినాథ్, ఇండ్ల శ్రీను, ప్రవీణ్ ,ముదిరాజునాయకులుమరియు తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి





**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 05**

ఆదిలాబాద్: బోథ్ మండలం పిప్పల్ ధరి గ్రామానికి చెందిన తొడసం సోనేరావు ఇంట్లో ఆదివారం సాయంత్రం సిలిండర్ నుంచి గ్యాస్ లీకై ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఆరుగురికి గాయాలయ్యాయి.

సోనేరావు తో సహా మరో అయిదుగురు తొడసం లక్ష్మణ్, బాపురావు, షేరావు, గంగాప్రసాద్, మహేష్ లను రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలను రిమ్స్ డైరెక్టర్ జైసిం రాథోడ్ ను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి,పరంకుశం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## బాలాజీ నగర్ లో టీం బ్రదర్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి తొట్టెల కార్యక్రమం

### ౧-ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(ఆగస్టు.05)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీ బాలాజీ నగర్ లో (టీం బ్రదర్స్) యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి తొట్టెల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ "అమ్మవారి తొట్టెల" అంటే "అమ్మవారి స్తోత్రాలు" అని అర్థం.ఇది దేవతలను స్తుతిస్తూ,స్తోత్రాలు చదవడం లేదా పాడటం.చాలా మంది భక్తులు తమ ఇష్ట దైవాన్ని ప్రార్థించడానికి,ఆశీస్సులు పొందడానికి అమ్మవారి స్తోత్రాలు పఠిస్తారు.ముఖ్యంగా నవరాత్రులు,ఇతర పండుగలలో అమ్మవారి స్తోత్రాలు వినడం,చదవడం ఆనవాయితీ.అమ్మవారి స్తోత్రాలు

ఇది అమ్మవారిని స్తుతించే స్తోత్రాల సమాహారం.ఇవి వివిధ దేవతలకు,వివిధ రకాలుగా ఉంటాయని స్తోత్రాలు అంటే దేవుళ్ళను,దేవతలను కీర్తిస్తూ,స్తుతిస్తూ చేసే పద్యాలు స్తోత్రాలను చదవడం లేదా పాడటం ద్వారా భక్తులు దైవానికి దగ్గరవ్వాలని కోరుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వెంకటనారాయణ,నాయకులు సత్తి రెడ్డి,టీం బ్రదర్స్ యువజన సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాద్రి టౌన్షిప్ లో నిర్వహించిన తీజ్ పండుగ ఉత్సవాలలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(ఆగస్టు.05)జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ వెంకటాద్రి టౌన్షిప్ లో బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రు నాయక్,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్,పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్ హాజరై పూజా కార్యక్రమం ప్రారంభించారు.తీజ్ పండుగ అనేది ముఖ్యంగా తెలంగాణలోని బంజారా తెగవారు జరుపుకునే ఒక ప్రధానమైన పండుగ,ఇది శ్రావణమాసంలో తొమ్మిది రోజులపాటు ఎంతో వైభవంగా జరుపుకుంటారు.పెళ్ళికాని అమ్మాయిలు తన భర్తల లేదా,కాబోయే భర్తల దీర్ఘాయువు కోసం,ఈ పండుగను జరుపుకుంటారు.దీనిని మొలకల పండుగ అని కూడా అంటారు.ఎందుకంటే గోధుమలు లేదా ఇతర ధాన్యాల మొలకలను పెంచి వాటిని పూజించి ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులోనిమజ్జనం చేస్తారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూక్య రాజేందర్ నాయక్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ సుందర్ నాయక్ అజ్మీర్ కృష్ణమూర్తి గుగులోతు ప్రశాంత్ నాయక్ జనరల్ సెక్రెటరీ బానోతు శ్రవణ్ నాయక్ భూక్య శ్రీను నాయక్ గుగులోతు మోతిలాల్ నాయక్ బానోతు బాలియా నరేష్ నాయక్ రమేష్ నాయక్ శివాజీ నాయక్ రామేష్ నాయక్ శంకర్ నాయక్

రాజేష్ నాయక్ శివా నాయక్ దేవేందర్ నాయక్ ఎల్ శ్రీను నాయక్ బి శ్రీను నాయక్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram